నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

టర్కీలో 4.0 తీవ్రతతో కంపించిన భూమి.. భయాందోళనల్లో ప్రజలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: రెండు నెలల క్రితం భారీ భూకంపంతో అతలాకుతలమైన టర్కీలో మరోసారి భూ ప్రకంపణలు చోటుచేసుకున్నాయి. సోమవారం తెల్లవారుజామున 4.25 గంటలకు అఫ్సిన్ నగరంలో భూమికంపించింది. దీని తీవ్రత 4.0గా నమోదయిందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూఅంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో ప్రకంపణలు చోటుచేసుకున్నాయని తెలిపింది.

ప్రకృతి సృష్టించిన పెను వీళయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రజలు.. మరోసారి భూకంపం రావడంతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే ఈ భూకంపం వల్ల ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు చెప్పారు.

ఈ ఏడాది ఫిబ్రవరి 6న టర్కీ, సిరియాల్లో 7.8 తీవ్రతతో భారీ భూకంపం వచ్చిన విషయం తెలిసిందే. దీంతో లక్షల సంఖ్యలో ఇండ్లు నేలమట్టమవగా, 50 వేల మందికిపైగా మరణించారు. సుమారు 16 లక్షల మంది ప్రజలు పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు.

వారి ఇళ్లు భూకంపాల ధాటికి కుప్పకూలటంతో పునరావాస కేంద్రాల్లోనే ఉంటున్నారు. దేశంలో సుమారు 2 లక్షల ఇళ్లను నిర్మించేందుకు టర్కీ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది.

హైదరాబాద్ మంగళవారం 18-4-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 191 పేజీలు:6 వెల: రూ.1/-

మాది రైతు సంక్షేమ ప్రభుత్వం: గుత్తా సుఖేందర్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 17:తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఇవాళ నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో గుత్తా సుఖేందర్‌రెడ్డి.. ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర నాయక్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

రైతు బంధు, రైతు భీమా పథకాలను అమలు చేసి తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని సుఖేందర్ రెడ్డి చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసి, రైతులకు సమృద్ధిగా సాగునీటిని, 24 గంటల కరెంటును అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆకే దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతూ రాష్ట్రంలో ధాన్యం కొలుగోలు చేయడం లేదన్నారు. కేంద్రం సహకరించకున్నా తెలంగాణ ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందని సుఖేందర్ రెడ్డి చెప్పారు. దేశంలోని రైతులందరూ కేసీఆర్ నాయకత్వం కావాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

2021-22 బియ్యం డెలివరీ మరియు పెండింగ్ క్లియరెన్స్‌పైన సమీక్ష

మెదక్, ఏప్రిల్ 17: (నేటినిజం ప్రతినిధి):జిల్లా కలెక్టర్ మెదక్ రాజర్షి షా గారు జిల్లాలో రబీ 2021-22 బియ్యం డెలివరీ మరియు పెండింగ్ క్లియరెన్స్ పైన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఈఅఎ డీఎం గారితో జిల్లా రైస్ మిల్లర్ల సమస్యలను ప్రస్తావిస్తూ త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా సూచనలు తెలియజేశారు. జిల్లా నుండి బియ్యం డెలివరీ చేసిన జీఈఎ లను త్వరితగతిన అన్లోడ్ మరియు పరిశీలన పూర్తి చేస్తూ వెంటనే అంగీకారం తెలిపేవిధంగా ఈఅఎ అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా తెలియజేశారు.జిల్లా నుండి ఈఅఎ కి బియ్యం డెలివేరీలో ఎక్కువగా రిజెక్షన్ చేస్తున్నారు అని వాటిని రిజెక్షన్ చేయటం తగ్గిస్తూ మిల్లర్లకు సహాయం చేయాలని సూచించారు. జిల్లా మిల్లర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు మరియు అదేవిధంగా టఇఅతి పెండింగ్ బియ్యమును వెనువెంటనే పూర్తి చేయాలని మిల్లర్లకు ఆదేశాలు ఇచ్చారు. రబీ బియ్యం డెలివరీకి ఏప్రిల్ 30 తుది గడువు అని ఆలోగా లక్ష్యం పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. జిల్లాలో వచ్చే రబీ సీజన్ నందు ధాన్యం ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం నిల్వ చేయుటకు స్థలం లేనందున త్వరితగతిన బియ్యం డెలివరీ పూర్తి చేస్తేనే ధాన్యం నిల్వ చేయుటకు ఉపయోగంగా ఉంటుందని తెలియజేశారు.ఈ సమీక్షలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్, ఈఅఎ సనత్నగర్ ఆఓ, జిల్లా రైస్ మిల్లర్ల అధ్యక్షుడు చంద్రపాల్ మరియు ఇతర మిల్లర్లు పాల్గొన్నారు

దళితులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో పూర్తి ఉచితంగా దళిత బంధు

మెదక్, ఏప్రిల్ 17: (నేటినిజం ప్రతినిధి):దళితులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో పూర్తి ఉచితంగా దళిత బంధు క్రింద అందజేసిన అన్ని యూనిట్లు గ్రౌండ్ అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి దళితబందు యూనిట్ల అమలు, ప్రగతిపై సంబంధిత అధికారులు, లబ్ధిదారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 256 దళిత బంధు యూనిట్లు మంజూరు కాగా 10 పౌల్ట్రీ యూనిట్లు మినహా అన్ని యూనిట్లు గ్రౌం డ్ అయ్యాయని అన్నారు. మొత్తంగా 19 పౌల్ట్రీ యూనిట్లు మంజూరు కాగా 10 యూనిట్ల షెడ్ నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయని, ఈ నెలాఖరులోగా నిర్మాణాలు పూర్తి చేసి విద్యుత్ సౌకర్యం కల్పించి, కోడిపిల్లల పెంపకం చేపట్టేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. హవేళిఘనాపూర్ మండలం జక్కన్నపేట, రామాయంపేట మండలం శివాయిపల్లి, నిజాంపేట మండలం రాంపూర్, టేక్మాల్ మండలం హాసన్ మహమ్మద్ పల్లి లో నిర్మాణంలో ఉన్న షెడ్ లను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటుకు ,కోడిపిల్లలకైన ఏజెన్సీ లతో లబ్దిదారులను అనుసంధానం కలిగించేలా చూడాలన్నారు. అంతకు ముందు శివ్వంపేట మండలం గొట్టి ముక్కాల పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, బ్యాట్మింటన్ కోర్టు ఏర్పాటు నిర్మాణాల ప్రగతిని ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షిస్తూ వర్షాకాలం సీజన్ వచ్చే లోపు అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయత్ రాజ్ ఈ ఈ సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ ఈఈ పాండురంగ రావు, డిఎస్ డిఓ విజయలక్ష్మి, పశు సంవర్ధక శాఖాధియారు విజయశేఖర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణ మూర్తి, మైన్స్ ఏ డి జయరాజ్, ఎంపిడిఓ లు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి కందం- నేటికి అందం

కం॥ "భూదానోద్యమమందున
నూదానగ భువి చెలగి-పినో బాబావే"
మైనమగు గంచ-నవని
పాదములకే మ్రొక్కుటంట భక్తిప్రపత్తే!!

(ఏప్రిల్ 18 "భూదానోద్యమ"మందున నూదోనగ భువివెలగి-"వినోబాభావే" పాదములకు మ్రొక్కుమంటి భక్తి ప్రపత్తి!!)

-రాధశ్రీ
సెల్:9494481210

తెలంగాణ పల్లెలకు జాతీయ అవార్డులు.. హర్షం వ్యక్తం చేసిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 17:తెలంగాణ పంచాయతీలు పచ్చదనం, పరిశుభ్రతతో పాటు పలు అభివృద్ధి ఇతివృత్తంతో దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలిచాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రపతి చేతులమీదుగా దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులను అందుకున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మొత్తం 46 ఉత్తమ అవార్డుల్లో 13 అవార్డులను తెలంగాణ కైవసం చేసుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు.

దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాల్లోని తొమ్మిది విభాగాల్లో అవార్డులకు ఎంపిక చేయగా.. ఎనిమిది విభాగాల్లో తెలంగాణ అవార్డులను సాధించడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం కేసీఆర్ మాట్లాడుతూ..'దేశవ్యాప్తంగా 2.5 లక్షల గ్రామ పంచాయతీలు ఈ అవార్డుల కోసం పోటీ పడగా అందులో కేవలం 46 గ్రామాలు మాత్రమే అవార్డులు దక్కించుకున్నాయి. ఇందులోంచి 13 అవార్డులు తెలంగాణకే వచ్చినయ్. అంటే ప్రకటించిన మొత్తం జాతీయ అవార్డుల్లో 30శాతం రాష్ట్రమే కైవసం చేసుకున్నది. ఈ 13 ర్యాంకుల్లోంచి కూడా నాలుగు ఫస్ట్ ర్యాంకులు తెలంగాణకే రావడం గొప్పవిషయం' అంటూ హర్షం వ్యక్తం చేశారు.

ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో సోమవారం జరిగిన 'పంచాయతీల ప్రోత్సాహకంపై జాతీయ సదస్సు - అవార్డుల ప్రదానోత్సవం' కార్యక్రమంలో జాతీయ ఉత్తమ అవార్డులను, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకోవడంపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును, కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ చైర్మన్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులను సీఎం అభినందించారు.

పల్లె ప్రగతి సహా గ్రామీణాభివృద్ధి దిశగా దేశానికే ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి కార్యాచరణకు ఈ అవార్డులు సాక్ష్యంగా నిలిచాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పంచాయతీల అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ప్రతి అంశంలోనూ అగ్రగామిగా నిలిచి, అత్యధిక అవార్డులు గెలుచుకున్న స్ఫూర్తితో తెలంగాణ ఆదర్శంగా దేశవ్యాప్తంగా పల్లెల అభివృద్ధి కోసం కృషి కొనసాగిస్తామని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

తెలంగాణ పంచాయతీలకు జాతీయ అవార్డులు.. మొత్తం 13 పురస్కారాలు దక్కించుకున్న రాష్ట్రం

హైదరాబాద్, ఏప్రిల్ 17: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా వివిధ విభాగాల్లో మంచి పనితీరు కనబర్చిన గ్రామ పంచాయతీలకు 'దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్-2023', 'నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్-2023' పేరుతో పురస్కారాలను అందజేసింది. ఇవాళ ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో ఈ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. దేశంలో మొత్తం 46 గ్రామ పంచాయతీలకు అవార్డులు దక్కగా.. అందులో ఒక్క తెలంగాణ రాష్ట్రానికే 13 పురస్కారాలు రావడం విశేషం. కాగా, తెలంగాణ రాష్ట్రం సాధించిన 13 పంచాయతీ పురస్కారాల వివరాలు కింది విధంగా ఉన్నాయి.

దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్-2023

1. గౌతంపూర్: ఆరోగ్య పంచాయతీ విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెంచుపల్లి మండలం గౌతంపూర్‌కు అవార్డు దక్కింది.

2. నెల్లుట్ల: సమృద్ధిగా మంచి నీరు అందుబాటులో ఉన్న పంచాయతీల విభాగంలో జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నెల్లుట్లకు పురస్కారం వచ్చింది.

3. కొంగట్ పల్లి: సామాజిక భద్రతగల గ్రామాల విభాగంలో మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం కొంగట్ పల్లి అవార్డు అందుకుంది.

4. అయి పూర్: స్నేహపూర్వక మహిళా గ్రామాల విభాగంలో నూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం అయిపూర్‌కు పంచాయతీ పురస్కారం దక్కింది.

5. మందొండి: పేదరిక నిర్మూలన, జీవనోపాదులు పెంచిన గ్రామాల విభాగంలో గద్వాల జిల్లా రాజోలి మండలం మందొండి గ్రామం అవార్డు అందుకుంది.

6. చీమల్ దారి: సుపరిపాలన గ్రామ పంచాయతీల విభాగంలో వికారాబాద్ జిల్లా మొయిన్ పేట మండలం చీమల్ దారి గ్రామానికి పంచాయతీ పురస్కారం వచ్చింది.

7. సుల్తాన్ పూర్: క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ విభాగంలో పెద్దపల్లి జిల్లా ఎలిగాడ్ మండలం సుల్తాన్ పూర్‌గ్రామం పంచాయతీ పురస్కారం తీసుకుంది.

8. గంభీరావుపేట: స్వయం సమృద్ధ మౌలిక సదుపాయాల విభాగంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండలం గంభీరావు పేట గ్రామానికి అవార్డు వచ్చింది.

నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్-2023

1. ఉత్తమ బ్లాక్ (మండల) పంచాయతీల అవార్డు విభాగంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఎల్ఎండీ.

2. ఉత్తమ జిల్లా పరిషత్ విభాగంలో ములుగు జిల్లా

3. స్పెషల్ కేటగిరీ అవార్డుల్లో గ్రామ ఊర్జా స్వరాజ్ విశేశ పంచాయత్ పురస్కార్ విభాగంలో ఆదిలాబాద్ జిల్లా ముఖరా కె గ్రామం

4. కార్బన్ న్యూట్రల్ విశేష్ పంచాయతీ పురస్కార్ విభాగంలో రంగారెడ్డి జిల్లా సందిగామ మండలం కన్హా గ్రామం

5. నాన్ ఫైనాన్షియల్ ఇన్సెంటివ్ సర్టిఫికెట్ల విభాగంలో గ్రామ ఊర్జా స్వరాజ్ విశేష్ పంచాయత్ పురస్కార్ కు సిద్దిపేట జిల్లా మార్కూక్ ఎర్రవెల్లి

ఇండ్లు లేని అన్ని నిరుపేద కుటుంబాలకు గృహలక్ష్మి కింద ఇండ్లు: మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 17: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న నాయకుడని, అందుకే రాష్ట్ర ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం రాజన్న పేట గ్రామంలో

రూ.35 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఇవాళ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజన్నపేటలో 'మన ఊరు ? మన బడి' కార్యక్రమం కింద బడిలో రూ.33 లక్షల ఖర్చుతో అదనపు తరగతి గదులు నిర్మించి, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు.

రాజన్నపేటలో వెనుకబాటుతనం ఉండటంతో దత్తత తీసుకుని అభివృద్ధి చేశానని మంత్రి కేటీఆర్ చెప్పారు. ఇండ్లు లేని అన్ని నిరుపేద కుటుంబాలకు గృహలక్ష్మి కింద ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో రోడ్ల వెంబడి డైనేజీలను నిర్మిస్తామని, కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలకు వారం రోజుల్లో 90 కుట్టు మిషన్‌లు అందజేస్తామని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో కరెంట్ ఉంటే వార్త అని, స్వరాష్ట్రంలో కరెంట్ పోతే వార్త అని మంత్రి పేర్కొన్నారు. రైతు భీమా తెలంగాణ మినహా ప్రపంచలో ఎక్కడా లేదన్నారు. రైతు చనిపోతే భీమా ఇచ్చే ప్రభుత్వం కేవలం కేసీఆర్ ప్రభుత్వమేనని చెప్పారు.

రాష్ట్రంలో ఒక లక్ష రైతు కుటుంబాలకు 5 వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందజేశామని మంత్రి తెలిపారు. బీడీ కార్మికులకు పెన్షన్ లు ఇస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని చెప్పారు. మొత్తం 3,400 తండాలను గ్రామ పంచాయితీలు చేశామని, ఇవన్నీ అంత అల్కటి పనులైతే 68 ఏండ్లలో అప్పటి ప్రభుత్వాలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటి వరకు ఒక్క రాజన్నపేట గ్రామంలోనే రూ.20.38 కోట్లను అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేశామన్నారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందని వాళ్లు ఉంటే వారికీ అందజేస్తామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దూసుకుపోతున్నదని, దేశంలోని ఆదర్శ గ్రామాల్లో సింహభాగం తెలంగాణలోనే ఉన్నాయన్నారు.

చేతనైతే వాటిపై పోరాడండి.. ఏపీ నేతలకు హరీశ్‌రావు చురకలు



సిద్దిపేట, ఏప్రిల్ 17: కొందరు నేతలు ఎగిరెగిరి పడుతున్నారని, ఉన్నది అంటే ఉలిక్కిపడుతున్నారంటూ సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ఏపీ నేతలపై మండిపడ్డారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు కోసం ఎందుకు పోరాడడం లేదని, పోలవరం పనులు ఎందుకు పూర్తికావడం లేదని నిలదీశారు. ఇందులో ఏమైనా తప్పుందా? అని నిలదీశారు. తాను ప్రజల పక్షాన మాట్లాడానని, ఏపీ గురించి తప్పుగా మాట్లాడలేదన్నారు. తెలంగాణ అభివృద్ధిలో చెమట చుక్కలు కార్చిన ప్రతి ఒక్కరూ మా బిడ్డలే అని చెప్పానన్నారు.

ఏపీ ప్రజలు ఇక్కడ సెటిల్ అయితే చల్లగా ఉండండి, బాగుండాలని చెప్పానన్నారు. తాము ఆంధ్రప్రదేశ్ గురించి తప్పుగా ఏం మాట్లాడలేదన్నారు. తెలంగాణలో అన్ని బాగున్నాయని.. ఇక్కడే ఉండండి అని, ఆ రోజు అన్నానన్నారు. కానీ ప్రజల్ని, ఏపీని కించ పరచే విధంగా మాట్లాడాను అని కొందరు నాయకులు అనడం, అది వారి విజ్ఞతకు వదిలేస్తున్నానన్నారు. అడిగినదానికి సమాధానం చెప్పలేక ఇలాంటి మాటలాడుతున్నారని విమర్శించారు. చేతనైతే జాతీయ హోదా కోసం పోరాడాలని హితవు పలికారు. విశాఖ ఉక్కు కోసం పోరాడాలని, పోలవరం తొందరగా పూర్తి చేసి కాళేశ్వరంలా నీళ్లు అందించాలన్నారు.

దళిత జనోద్ధారకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్

-రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ

హైదరాబాద్ ఏప్రిల్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దళిత జనోద్ధారకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో దళితులకు అభివృద్ధి ఫలాలు అందిస్తూ వారి అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు పాటుపడుతున్నారని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ పేర్కొన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండ్ చెంతన 125 అడుగుల ఖాళీ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేయడాన్ని పురస్కరించుకొని జియాగూడ మాజీ కార్పొరేటర్, సంఘసేవకులు, మిత్రా అసోసియేట్స్ చైర్మన్ మిత్రకృష్ణ నేతృత్వంలో వివిధ రంగాల్లో ప్రతిభకనబరుస్తున్న వారికి అంబేద్కర్ విద్యా వికాస్ మెరిట్ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. జియాగూడ రోడ్లోని ఎస్.బి.ఎ గార్డెన్స్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ ఎమ్. ఎస్. ప్రభాకర్, కార్వాన్ ఎమ్మెల్యే కౌసరెహియుద్దీన్, కార్పొరేటర్ స్వామియాదవ్, మాజీ కార్పొరేటర్లు బంగారి ప్రకాశ్, పరమేశ్వరీసింగ్, మిత్రకృష్ణ కలిసి ఉత్తమ విద్యార్థులు, క్రీడాకారులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులకు, విద్యావేత్తలకు, ఐ. ఎ. ఎస్, ఐపీఎస్ తదితర సివిల్ సర్వీసులకు ఎంపికైన అభ్యర్థులకు అంబేద్కర్ విద్యా వికాస్ మెరిట్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం పుస్తకాన్ని మహమూద్ అలీ తదితరులు కలిసి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ ప్రసంగిస్తూ దళితులు అన్ని రంగాల్లో రాణిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని వృద్ధిలోకి రావాలని సూచించారు. దళితులను గొప్ప పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది వారిని అభివృద్ధిలోకి తీసుకురావాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయంతో కూడిన దళిత బంధు పథకాన్ని అమలుపరచస్తున్నారని, భారత రాష్ట్ర సమితి పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు పరుస్తామని సీఎం ప్రకటించారని గుర్తుచేశారు. భారాస, ఎం.ఐ.ఎం పార్టీలు పరస్పర స్నేహపూర్వక వాతావరణంలో కలిసి పనిచేయడం వల్లే ఈ నేడు హైదరాబాద్ నగరంలో మతఘర్షణలు రూపుమాపోయాయని వివరించారు ఎమ్మెల్సీ ఎమ్. ఎస్. ప్రభాకర్ రాన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దళిత ముఖ్యమంత్రి కూడా చేయలేని విధంగా -నగరంలో 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి సీఎం కేసీఆర్ దళితుల ఆత్మగౌరవాన్ని మరింత ఇనుమడింపజేశారని అభివర్ణించారు. అంబేద్కర్ రచించిన లిఖిత పూర్వక రాజ్యాంగం నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ మాట్లాడుతూ దేశంలో ఏ ఒక్క దళితుడికి అన్యాయం జరిగినా జటు పార్లమెంటులోనే కాకుండా, దేశంలో ఎక్కడైనా దళితుల పక్షాన, ఓబీసీల పక్షాన గళం వినిపిస్తూ వారి సమస్యల పరిష్కారానికి ఎం. ఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఎనలేని కృషి చేస్తారని వివరించారు. దేశంలో రోజు రోజుకూ మారిపోతున్న పరిస్థితుల నేపథ్యంలో దళితులకు, ఓబీసీలకు మజ్లిస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందన్నారు. మిత్రకృష్ణ మాట్లాడుతూ సీఎం. కేసీఆర్ స్ఫూర్తితో అంబేద్కర్ ఆశయాలు, ఆయన భావజాలాన్ని అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న సంకల్పంతోనే ప్రతీయేట అన్ని వర్గాలలో సేవలందిస్తున్న వారికి అంబేద్కర్ పేరిట అవార్డులు అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సంస్థర్ల జె.బి.రాజు, కార్వాన్ ఎం ఎం కార్పొరేటర్ స్వామియాదవ్, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరీసింగ్, భారాస పార్టీ రాష్ట్ర నాయకుడు కావూరి వెంకటేశ్, నేతలు అభిషేక్ మిత్రా, టి.నర్సింగరావు, నర్మద, సి బాబు తదితరులు పాల్గొన్నారు..

చిన్నారి ఆపరేషన్‌కు మై వేములవాడ ట్రస్ట్ రూ.10 వేల ఆర్థికసాయం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 17: (నేటినిజం ప్రతినిధి): ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన కర్ల తిరుపతి కూతురు సాత్విక బోన్ ఆపరేషన్ కు మై వేములవాడ ట్రస్ట్ సభ్యులు సోమవారం 10,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. సాత్వికబోన్ క్యాన్సర్ బారినపడగా ఆపరేషన్ నిమిత్తం ఎనిమిది లక్షలు వరకు ఖర్చు అవుతుందని, రెండు వారాలలో ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు.

పాప ఆపరేషన్ కు 8 లక్షలు అవసరం కాగా, సహాయం కోసంమై వేములవాడ చారిటబుల్ ట్రస్టును అభ్యర్థించారు.

స్పందించిన ట్రస్టు వారు దాతల నుం డి విరాళాలు సేకరించి పాప తండ్రి కర్ల తిరుపతికి 10వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ట్రస్ట్ న బ.్యలు మాట్లాడుతూ చిన్నారికి ఎవరైనా దాతలు విరాళాలు అందించి, ఆదుకోవాలని కోరారు. విరాళాలు అందించేవారుట్రస్టు ఫోన్ పే నం. 8985588060 నంబర్ గానీ, గూగుల్ పే 9246939388 నంబరుకు కానీ అందించగలరని కోరారు.

ఇట్టి కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, నాగుల చంద్రశేఖర్, పాత సంతోష్, పొలాస రాజేందర్, ప్రతాప నటరాజు పాల్గొన్నారు.

సెల్ టవర్ రేడియేషన్ అనారోగ్యకరమా...!

శాస్త్రసాంకేతిక ప్రగతి రథయాత్రలో నవ్య మానవుడు డిజిటల్ వలలో చిక్కి ఆధునిక జీవనశైలిలో మునిగి తేలుతున్నాడు. చరవాణి శరీరంలో మరో అంగమైంది. మొబైల్ లేకుండా క్షణమైనా గడవని దుస్థితికి చేరుకున్నాడు ఆధునిక నరుడు. సెల్ ఫోన్ల వాడకం గ్రామీణ భారతానికి కూడా పాకడంతో జనావాసాల నడుమ సెల్ టవర్లు వెలవడం సర్వ సాధారణమైంది. ఇండియాలో వాడబడే 1.2 బిలియన్ మెబైల్ వాడే వారు (ప్రపంచవ్యాప్తంగా 7.26 బిలియన్), 7.73 లక్షల మెబైల్ టవర్స్, 23.7 లక్షల బేస్ స్టేషన్లు ఉన్నట్లు అంచనా వేశారు. మొబైల్ వాడకం విపరీతంగా పెరగడంతో మరో లక్ష టవర్లు రాబోయే రోజుల్లో రానున్నాయని తేల్చారు.

టవర్ రేడియేషన్ ప్రభావం:

రేడియోషన్‌లలో ఎక్స్-రే లాంటి అయొనైజింగ్ వికిరణాలే కాకుండా సెల్ టవర్స్ విడుదల చేసే రేడియో తరంగాలు లాంటి నాన్-అయొనైజింగ్ వికిరణాలు కూడా ఉంటాయి. సమీపాల్లో నివసించే ప్రజలకు సెల్ టవర్లు ప్రమాదకరంగా మారుతున్నాయని హెచ్చరిస్తున్నారు. పిల్లలు, పెద్దల శరీరాలకు సెల్ టవర్ వికిరణాలు ప్రమాదమని, కణజాలంపై దుష్ప్రభావ కారణం అవుతున్నాయని తేలింది. సెల్ టవర్ విడుదల చేసే రేడియేషన్ అధికంగా సోకిన ప్రజలకు పలు అనారోగ్యాలతో పాటు గ్లియోమా (నాళపు జీవకణాల కంతి) వ్యాధితో మెదడు కాన్సర్ కూడా వచ్చే అవకాశం అధికమని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశోధనా విభాగం నిర్ధారించింది. టవర్‌కు 50 మీటర్ల లోపు ఆవాసాలు కలిగిన వారి ఆరోగ్యం అతి ప్రమాదంలో పడుతున్నదని అంటున్నారు. సెల్ టవర్‌కు 50 మీటర్ల దూరంలో నివసించే ప్రజలు మైక్రోవేవ్ ఓవెన్‌లో 24 గంటలు ఉన్న దానితో సమానంగా రేడియేషన్ దుష్ప్రభావానికి లోనవుతారని నిర్ధారించారు.

ఎల్ టవర్ వికిరణాల దుష్ప్రభావాలు:

ఎల్ టవర్ల స్థాపకకు సంబంధించిన విషయాల్లో అభివృద్ధి చెందిన దేశాలు పలు జాగ్రత్తలు తీసుకుంటూ, జనావాసాలకు దూరంగా నెలకొల్పుటకు అనుమతులు ఇస్తున్నారు. సెల్ టవర్లు విడుదల చేసే రేడియో తరంగాల తీవ్రతతో సమీప ప్రజల మెదడుతో పాటు ఇతర సున్నిత కణజాలం దెబ్బతింటుందని వివరించారు. మెదడు కాన్సర్‌తో పాటుగా నిద్ర లేమి, ఏకాగ్రత లోపం, చికాకు, చెవుల్లో శబ్దాలు, మతి మరుపు, తల నొప్పి, అజీర్ణం, తీవ్రమైన దురద, వేగంగా గుండె కొట్టుకోవడం, మైకం కమ్మడం, అలసట, తలపై జలదరింపు, శరీర ప్రతి చర్య మందగించడం, శారీరక బలహీనత, స్పెర్మ్ కౌంట్, చలనశీలతలు పడి పోవడం లాంటి దుష్ప్రభావాలు కలుగుతాయని పరిశోధనా ఫలితాలు తెలుపుతున్నాయి. సెల్ ఫోన్ వాడకం పెరిగినా మెదడు వాపు, తల నొప్పి, వినికిడ సమస్య, అనవసర ఆందోళన రుగ్మతలు (న్యురోసిస్) కలుగుతాయని హెచ్చరిస్తున్నారు. బాలల్లో చిన్న సైజులో పుర్రె (స్కుల్), మృదు కణజాలం ఉండడంతో రేడియేషన్ దుష్ప్రభావం అధికమని తెలుపుతున్నారు. విద్యాలయాలు, ఆసుపత్రులు, కార్యాలయాలు, నివాస ప్రాంతాలు, క్రీడా మైదానాలకు అతి సమీపంగా సెల్ టవర్లు ఉండడం శాశ్వితంగా అనారోగ్యకరం, అతి ప్రమాదకరం. అతి ప్రమాదకర రసాయనాలైన సీసం, డిడిటీ, క్లోరోఫామ్, పెట్రోల్ వాయు వాసనలతో కలిగి అనారోగ్యాలకు సమానంగా సెల్ టవర్ రేడియేషన్ హానిని కలిగిస్తుందన్న విషయాలు భయాన్ని కలిగిస్తున్నాయి.

జాగ్రత్తలే శ్రీరామ రక్ష:

సెల్ టవర్లను జనావాసాలకు దూరంగా నెలకొల్పడం, సెల్ ఫోన్ మాట్లాడే సమయంలో బ్లూటూత్ లేదా ఇయర్ ఫోన్లు వాడాలని సూచిస్తున్నారు. నిద్రించే సమయం సెల్ ఫోన్లను దూరంగా ఉంచడం సదా ఆరోగ్యదాయకం. మన జీవనశైలి సరళతకు దోహదపడుతున్న చరవాణి వినియోగాన్ని తగ్గించుకోవడం, టవర్లకు దూరంగా ఆవాసాలు ఏర్పరుచుకోవడం కనీస అవసరం అవుతున్నదని గుర్తుంచుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఉజ్బెకిస్థాన్‌లో రెండురోజుల పాటు హెల్త్ ఫోరమ్

- సదస్సులో పాల్గొన్న హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, ఇతర రాష్ట్రాల ఆస్పత్రులు, ఔషధ, వైద్య, ఆయుష్ విద్యా సంస్థల ప్రతినిధులు



తాష్కెంట్, ఏప్రిల్ 17 : : ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ, భారతదేశం కలిసి సంయుక్తంగా ఉజ్బెకిస్థాన్ రాజధాని తాష్కెంట్‌లో రెండు రోజుల పాటు హెల్త్ ఫోరమ్ 2023 నిర్వహించాయి. భారత ఆరోగ్యశాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్, ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రి డాక్టర్ ఇనయటోవా, భారత ఆయుష్ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ సందేశం, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి, ఇరు దేశాల దౌత్యవేత్తలతో పాటు.., భారత సంతతికి చెందిన డాక్టర్ దివ్య ఎస్. రాజ్‌రెడ్డి ఈ సదస్సులో పాల్గొన్నారు. డాక్టర్ దివ్య ఎస్. రాజ్ రెడ్డిని ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వం ఆరోగ్య మంత్రిత్వశాఖ ఇటీవలే భారతదేశానికి తమ అధికార ప్రతినిధిగా నియమించింది. హెల్త్ ఫోరమ్ 2023లో ప్రధానంగా భారతదేశంలో ప్రాచుర్యం పొందుతున్న ఆయుష్ వైద్యవిధ్యను ఉజ్బెకిస్థాన్‌లోనూ ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇంకా, భారతదేశానికి.. అందునా తెలుగు రాష్ట్రాలకు చెందిన ఏఐజీ, యశోద, అపోలో, శ్రీశ్రీ హోలిస్టిక్, రెయిన్‌బో, జీఎస్ఎల్.. ఇంకా ఢిల్లీ, ముంబైలకు చెందిన మేదాంత, ఫోర్టిస్, సర్వోదయ, ఆకాష్ లాంటి ఆస్పత్రులతోపాటు హెటెరో, డాక్టర్ రెడ్డీస్, బయోఫెర్న్ లాంటి ఫార్మా సంస్థలతో ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వం, అక్కడి ఆరోగ్య మంత్రిత్వశాఖ, వైద్య సంస్థలు వందకు పైగా ఎంఓయూలపై సంతకాలు చేసుకునారు. జీఎస్ఎల్ మెడికల్ కాలేజి, డాక్టర్ డీవై పాటిల్ కాలేజి, సబమత్, జీఎస్ఎస్ యూనివర్సిటీలు, కూడా ఈ ఎంఓయలు చేసుకున్నవాటిలో ఉన్నాయి. ఈ సందర్భంగా నియో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ కూడా అయిన డాక్టర్ బి. దివ్య ఎస్.రాజ్‌రెడ్డి మాట్లాడుతూ, రెండు దేశాలకు మధ్య వైద్య రంగంలో ద్వైపాక్షిక సంబంధాలు చాలా మెరుగుపడుతున్నాయి. భారతీయ వైద్య, ఆయుష్ మంత్రులు, మేదాంత ఆస్పత్రి అధినేత, నియో ఇన్‌స్టిట్యూట్ ఎండీ తదితరులకు ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వం నుంచి వైద్య రంగంలో వారు అందిస్తున్న సేవలకు గాను ప్రభుత్వ మెడల్స్ లభించాయి. ఇప్పుడు భారతదేశానికి చెందిన పలు (వైద్య విద్యా, ఫార్మా మరియు) ఆస్పత్రులతో ఎంఓయూలు కుదరడంతో ఉజ్బెకిస్థాన్ (మరియు భారత దేశాల) లో వైద్యసేవల రంగం మరింత పురోగతి సాధిస్తుందన్న విశ్వాసం కలిగింది. ఇరుదేశాలకు వారధిగా ఉండేందుకు నాకు అందిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను అని చెప్పారు.(భారత దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీగారి పరిపాలనకు ఆకర్షతులై), వైద్య పర్యాటకం సహా అన్ని రంగాల్లో భారతదేశంతో సత్సంబంధాలు నెలకొల్పుకోవాలని తమ దేశంలోని వైద్య మంత్రిత్వశాఖను ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షౌకత్ మిర్జియొయెవ్ ఆదేశించారని నియో సంస్థ సీఈఓ డాక్టర్ బీవీకే రాజ్ తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తంలో తమ సంస్థకు చెందిన డాక్టర్ బి.దివ్య ఎస్.రాజ్‌రెడ్డి ప్రధాన పాత్ర పోషిస్తుండటం, భారత సంతతికి చెందిన ఆమెను ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వం భారతదేశంలో తమ ప్రతినిధిగా నియమించడం ఎంతో సంతోషకరమని చెప్పారు

రేప్ కేసులో ఒకటో తరగతి పిల్లాడు అరెస్ట్!

ముజఫర్ నగర్ ఏప్రిల్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఇటీవల కాలంలో చిన్న పిల్లలపై అత్యాచార ఘటనలు ఎక్కువ అవుతున్నాయి. తోటి పిల్లలే వారిపై లైంగిక దాడికి పాల్పడుతున్నారు. ఏమీ తెలియని వయసులో శరీర నిర్మాణంపై కూడా అవగాహన లేని స్థితిలో సోషల్ మీడియా ప్రభావం ఓటీటీ కంటెంట్ తదితరాల ప్రభావంతో ఇలాంటి వాటికి పాల్పడుతున్నారు. తాజాగా ఉత్తరప్రదేశ్లోని ముజఫర్ నగర్ లో మూడేళ్ల బాలికపై ఒకటో తరగతి చదువుతున్న బాలుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఆ బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలుడు 1వ తరగతి విద్యార్థి కాగా బాలిక ప్లేగ్రూప్ విద్యార్థిని. వీరిద్దరూ ముజఫర్ నగర్ లో ఒక ప్లే స్కూలులో చదువుతున్నారని పోలీసులు తెలిపారు. ఆ బాలికకు మాయ మాటలు చెప్పి స్కూల్ మేడపైకి తీసుకెళ్లిన బాలుడు చిన్నారిని అత్యాచారం చేశాడని వివరించారు. ఘటన తర్వాత బాలిక ఏడుస్తూ తరగతి గదికి వచ్చి తన స్నేహితులకు చెప్పింది. వారు క్లాస్ టీచర్ కు చెప్పడంతో ఆమె చిన్నారి తల్లిదండ్రులకు విషయం వివరించింది. దీంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకోగా బాలికను వైద్య పరీక్షల నిమిత్తం తరలించారు. కాగా దేశంలో ఇలాంటి దారుణ ఘటన జరగడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది మధ్యప్రదేశ్లోని ఇండోర్లో ఇలాంటి కేసు నమోదైంది అక్కడ 12 ఏళ్ల బాలుడు 3 ఏళ్ల బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక కిరాణా దుకాణానికి వెళ్లినప్పుడు నిందితుడు అడ్డగించాడు. ఆమెకు చాక్లెట్లు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి తన ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ లైంగిక దాడికి పాల్పడ్డాడు. చిన్న పిల్లలు కూడా సోషల్ మీడియా ప్రభావంతోపాటు ఓటీటీలు టీవీల్లో వస్తున్న అసభ్య సినిమాలు సీరియల్స్ చూసి చెడిపోతున్నారని పోలీసులు చెబుతున్నారు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఆడుకోమ్మంటూ ఫోన్లు ఇచ్చి వదిలేయకుండా.. వారు ఫోన్లలో ఏం చూస్తున్నారో.. యూట్యూబ్ లో ఏయే అంశాలపై సెర్చ్ చేస్తున్నారో ఒక కంట గమనిస్తూ ఉండాలని చెబుతున్నారు.

జమ్మూ కాశ్మీర్‌లో సర్దార్ పటేల్ ప్రారంభించిన పనిని ప్రధాని నరేంద్ర మోదీ పూర్తి చేశారు

బ జమ్మూ కాశ్మీర్‌లో సర్దార్ పటేల్ ప్రారంభించిన పనిని ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి చేసి చూపారని సైన్స్ ఉ టెక్నాలజీ; ఎర్త్ సైన్సెస్ (స్వతంత్ర ఛార్జ్), పిఎంఓ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖ ఢిల్లీలో జరిగిన "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతర భారత యూనియన్‌ను ఏర్పాటు చేయడానికి 560 కంటే ఎక్కువ రాచరిక రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని అన్నారు. దురదృష్టవశాత్తూ, జమ్మూ, కాశ్మీర్‌ను నిర్వహించడానికి పటేల్‌కు అనుమతి లభించలేదని, ఎందుకంటే అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తనకు జమ్మూ కాశ్మీర్ బాగా తెలుసునని భావించారని అన్నారు.

తరువాత, నెహ్రూ కూడా ఏకపక్ష కాల్పుల విరమణను ప్రకటించారని, తద్వారా పాక్ చొరబాటుదారుల నుండి ప్రస్తుత 'పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్' (పిఓజేకె) ను తిరిగి పొందకుండా భారత దళాలను నిరోధించారని ఆయన చెప్పారు.

సర్దార్ పటేల్‌కు స్వేచ్ఛనిచ్చి ఉంటే, భారత ఉపఖండ చరిత్ర మరోలా ఉండేదని కేంద్ర మంత్రి అన్నారు. పిఓజేకె అనేదే లేకుండా మొత్తం జమ్మూ ఉ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమై ఉండేదని తెలిపారు. ఈ సమస్య ఇన్ని దశాబ్దాలు కొనసాగేది కాదన్నారు. డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ప్రధాని మోదీ వచ్చి చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దడం కోసం 70 ఏళ్లకు పైగా దేశం వేచి ఉండాల్సి వచ్చిందని తెలిపారు. అందులో 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' ప్రాముఖ్యత ఉంది, ఈ దార్శనికతను 2015 అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ 140వ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ప్రకటించడం జరిగిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, జమ్మూ కాశ్మీర్లో, ఆర్టికల్ 370 పేరు చెప్పుకుని, దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. అలా కాకుండా, ఓటు బ్యాంకు కోసం సమాజంలోని కొన్ని వర్గాలను సంతృప్తి పరచడానికి కాకపోతే, వరకట్న నిషేధ చట్టం 1961, బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 వంటి సామాజిక సంస్కరణలను వెనక్కి తీసుకోవడంలో రాజకీయ తర్కం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

భారతదేశంలోని ఈశాన్య ప్రాంతాల గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, 2014కి ముందు, నార్త్ ఈస్ట్ ప్రధానంగా ఎన్‌కౌంటర్లు, ధర్నాలు, రోడ్డు దిగ్బంధనాలు, పేలవమైన రైలు, రహదారి కనెక్టివిటీ, హింస వంటి అంశాలు వార్తల్లో కనిపించేదని అన్నారు.

కానీ అదంతా ఒక్కసారిగా మారిపోయింది. గత 9 సంవత్సరాలలో, ప్రధాని మోదీ ఈశాన్య రాష్ట్రాలను 60 సార్లు సందర్శించారు, ఇది మునుపటి ప్రధానులందరూ కలిసి చేసిన మొత్తం పర్యటనల కంటే ఎక్కువ. ఇంతకుముందు ప్రభుత్వాలు ఈశాన్య రాష్ట్రాన్ని పెద్దగా పట్టించుకోలేదని, అయితే నేడు ఈ ప్రాంతం దేశంలోని మిగిలిన ప్రాంతాలకు 'వికాస్'గా నిలిచిందని ఆయన అన్నారు.

ఈశాన్య ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి హామీ ఇవ్వడం ద్వారా ప్రధాని మోదీ ఈశాన్య ప్రాంత ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని మంత్రి తెలిపారు. ఇప్పుడు నార్త్ ఈస్ట్ యువత తమ నైపుణ్యానికి దేశవ్యాప్తంగా అధిక డిమాండ్ కలిగి ఉన్నారని, వివిధ రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. వ్యాపార సంస్థలు ఈశాన్య ప్రాంతాలను పెట్టుబడులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా చూస్తున్నాయి. ఉదాహరణకు, దాదాపు 10 లక్షల జనాభా కలిగిన మిజోరాం వంటి చిన్న ఈశాన్య రాష్ట్రం ఇజ్రాయెల్ సహకారంతో భారతీయ ఉపఖండం మొట్టమొదటి ప్రత్యేకమైన "సిట్రస్ ఫుడ్ పార్క్"ని ఏర్పాటు చేసింది, ఇది ''సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్''గా ప్రశంసించబడింది.

ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన కొత్త రాజకీయ సంస్కృతి, అభివృద్ధిలో అపారమైన వేగంతో మానసిక, శారీరక అడ్డంకులను ఛేదించి 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'గా దేశాన్ని ఏకం చేసిందని డాక్టర్ జితేంద్ర సింగ్ ముగించారు.

ఏ ఎస్ రావు నగర్‌లో సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : దాదాపు ఐదు దశాబ్దాలుగా ఆభరణాల వ్యాపారంలో అత్యంత సుప్రసిద్ధమైన సంస్థలలో ఒకటిగా ఖ్యాతి గడించిన సంస్థ సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ. సత్తిబాబు గారు నేతృత్వంలో ఈ సంస్థ ఆభరణాల విభాగంలో ప్రవేశించింది. సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ హైదరాబాద్‌లో తమ 12వ స్టోర్‌ను ఏ ఎస్ రావు నగర్‌లో ఏర్పాటుచేసింది. సినీ నటి శ్రీలీల జ్యోతి ప్రకాశనం చేయగా, గౌరవనీయ ఎంఎల్ఏ (ఉప్పల్ నియోజకవర్గం) శ్రీ బేతి సుభాష్ రెడ్డి ; ఏ ఎస్ రావు నగర్ కార్పోరేటర్ శ్రీమతి సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఈ స్టోర్‌ను ప్రారంభించారు. సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ తమ మొదటి స్టోర్‌ను మల్కాజ్‌గిరి వద్ద ప్రారంభించింది. ఈ స్టోర్‌లో విస్తృత శ్రేణిలో వజ్రాలు, బంగారం, సొలిటైర్స్‌ను ప్రదర్శిస్తారు. ఈ ఆభరణాలలో సంప్రదాయ మొదలు ఆధునిక ఆభరణాల వరకూ ఉంటాయి. మరీ ముఖ్యంగా ప్రాంతాల వారీ ఆభరణాలు ఇక్కడ ప్రత్యేకంగా లభ్యమవుతాయి. ఈ స్టోర్‌లో విస్తృత శ్రేణిలో డిజైనర్ డైమండ్ బ్రైడల్ జ్యువెలరీ లభ్యమవుతుంది. ఈ స్టోర్‌ను ప్రారంభించిన అనంతరం నటి శ్రీలీల మాట్లాడుతూ "కాలాతీత డిజైన్లకు సుప్రసిద్ధమైనది సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ. బంగారం ఆభరణాలను హెచ్‌యుఐడీ, వజ్రాలను ఐజీఎస్ సర్టిఫికెట్‌తో అందిస్తారు. ఇక్కడ ఆభరణాలు కేవలం ఆభరణాలు మాత్రమే కాదు అవి విలువైన ఆస్తులు మరియు ఎన్నో కుటుంబాలలో అంతర్లీనంగా దాగిన భావోద్వేగాల ప్రతీకలు. ఒక తరం నుంచి మరో తరానికి వీరి ఆభరణాలు వెళ్తూనే ఉంటాయి. ప్రతి ఆభరణాన్నీ అనుభవజ్ఞులైన, చక్కటి పనితనం కలిగిన స్వర్ణకారులు తీర్చిదిద్దారు. ఇవి సీఎంఆర్ పనితనం, విలువ, వినూత్నమైన డిజైన్ సున్నితత్వపు హామీతో వస్తాయి'' అని అన్నారు. సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ ఛైర్మన్ ?మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సత్తిబాబు మాట్లాడుతూ " ఏఎస్ రావు నగర్ వద్ద సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉన్నాము. హైదరాబాద్‌లో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ఇది ఒకటి. మా వినియోగదారులలో అధిక శాతం మంది ఈ ప్రాంతంలో మా స్టోర్‌ను ప్రారంభించమని కోరడం వల్ల ఇక్కడకు వచ్చాము. ఏఎస్ రావు నగర్ చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఆభరణాల ప్రేమికులు మా నూతన డిజైన్‌లను సొంతం చేసుకుంటూనే పాత ఆభరణాలను కొత్తవాటితో మార్చుకోనూ వచ్చునని ఈ నూతన స్టోర్‌ను సందర్శించిన ప్రతి ఒక్కరికీ అద్వితీయమైన అనుభూతులను అందించగలమనే వాగ్దానం చేస్తున్నమన్నారు.

'స్పందన' వినతుల పరిష్కారంలో అలసత్వం వద్దు : కలెక్టర్ నాగలక్ష్మి

అమరావతి, ఏప్రిల్ 17: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన ప్రజా వినతుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందనలో భాగంగా జిల్లా కలెక్టర్ సోమవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించే కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో తొలిసారి స్పందనలో పాల్గొన్న కలెక్టర్ స్పందన కార్యక్రమంలో వినతుల పరిష్కారాన్ని అత్యంత ముఖ్యమైన అంశంగా భావించాలని అధికారులకు స్పష్టంచేశారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. వారి కిందిస్థాయి అధికారులు, సిబ్బందిని గ్రీవెన్స్‌కు పంపినట్లయితే అనుమతించేది లేదన్నారు. వారు తప్పనిసరి పరిస్థితుల్లో ఏదైనా ముఖ్యమైన సమావేశానికి వెళ్లాల్సి వస్తే ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. మండల, డివిజన్ స్థాయిల్లో కిందిస్థాయి అధికారులు, సిబ్బంది వినతులు పరిష్కరిస్తున్న తీరుపై జిల్లా అధికారులు శాంపిల్‌గా కొన్ని వినతులు పరిష్కారం జరిగిన విధానాన్ని తనిఖీ చేయాలని సూచించారు. నిర్ణీత వ్యవధిలోనే వినతులు పరిష్కారం జరగాలని, ఈ విషయంలో జాప్యాన్ని సహించేది లేదన్నారు. సంబంధిత శాఖకు వినతులు వచ్చిన వెంటనే ఆ వినతిని పరిష్కరించే బాధ్యత ఒక అధికారికి అప్పగించాలన్నారు. క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారి లేదా ఉద్యోగి ఆ పిటిషన్‌పై విచారణకు వెళ్లినపుడు పిటిషనర్‌ను తప్పనిసరిగా విచారణకు పిలిచి అతని అభిప్రాయాన్ని తీసుకోవాలన్నారు. ఆయా పిటిషనర్ ను సంప్రదించకుండా సంబంధిత పిటిషన్‌పై దర్యాప్తును ముగించి పరిష్కరించినట్లు పేర్కొన్నట్లయితే అంగీకరించేది లేదన్నారు. అదేవిధంగా సరైన రీతిలో పిటిషన్‌లపై దర్యాప్తు జరగకుండా ఆయా పిటిషన్లు మళ్లీ విచారణ కోసం ఓపెన్ చేసే పరిస్థితి రాకూడదన్నారు. లోకాయుక్త కేసులు, కోర్టు కేసుల్లో సకాలంలో ఆయా శాఖల నుంచి కౌంటర్‌లు దాఖలు చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులంతా కొనసాగుతారని జిల్లా కలెక్టర్ స్పష్టంచేశారు. వారు ఇంతకు ముందు పనిచేసిన మండలాల్లోనే పర్యటించి కార్యక్రమాల అమలును పర్యవేక్షించాలన్నారు.

లేక్ పోస్ట్ సిబ్బందికి నగదు రివార్డులు అందజేసిన సీపీ సుబ్బారాయుడు

కరీంనగర్, ఏప్రిల్ 17: (నేటినిజం ప్రతినిధి): ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు యువతులను రక్షించిన లేక్ అవుట్ పోస్ట్ ఆర్ యస్ఐ, సిబ్బందికి సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బారాయుడు నగదు రివార్డును అందజేసి అభినందించారు. ఈనెల 15న దిగువ మానేరు జలాశయంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు యువతులను లేక్ పోలీసులు రక్షించిన విషయం విధితమే. ఈ సంఘటనలో ఆర్ఎస్ఐ ఎ.సురేష్, సిబ్బంది వీరాస్వామి, సఫ్దర్ అలీ, కానిస్టేబుళ్ళు కీలకపాత్ర పోషించారు. పోలీసు శాఖ ప్రతిష్టను పెంపొందించేందుకు చేసే ప్రతి మంచి పనికి అన్ని స్థాయిలకు చెందిన పోలీసులకు రివార్డులు, అవార్డులు అందజేస్తామని పోలీస్ కమిషనర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ జి.చంద్రమోహన్, మహేష్ బాబాసాహెబ్, లేక్ అవుట్ పోస్ట్ ఆర్ఎస్ఐ ఎ.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ 2.0 జ్ఞాపకార్థం 2023 ఏప్రిల్ 17 నుండి ఏప్రిల్ 21 వరకు జాతీయ పంచాయతీ అవార్డుల వారోత్సవాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:జాతీయ పంచాయతీ రాజ్ డే (24 ఏప్రిల్, 2023) సందర్భంగా పంచాయతీ రాజ్ వారోత్సవాలు జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవం ఏప్రిల్ 17-21 2023 లో జరుపుకోనున్నారు. ఈ స్మారక సందర్భాన్ని పురస్కరించుకుని ''మొత్తం-సమాజం'' మరియు "మొత్తం-ప్రభుత్వం అనే విధాన స్ఫూర్తితో ఆకాం 2.0 ఆదేశాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరి జీవితాలను స్పృశించడానికి ఆకాం 2.0 యొక్క విస్తరణను మెరుగుపరచడం భారతీయ, పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ జాతీయ పంచాయతీ అవార్డుల వారోత్సవం కోసం "పంచాయతోన్ కే సంకల్పోన్ కి సిద్ధి కా ఉత్సవ్" (పంచాయతీలోని ఉన్నత స్థాయి ప్రతినిధులు) అనే అంశంపై థీమాటిక్ కాన్ఫరెన్స్‌ల శ్రేణిని రూపొందించింది. ఈ థీమాటిక్ కాన్ఫరెన్స్‌లలో పంచాయతీ రాజ్ సంస్థలు గౌరవ అవార్డులను అందుకోవడమే కాకుండా, ఇతరులు అనుసరించడానికి స్ఫూర్తి దాయక నమూనాలు రూపొందించిన వారి విజయాలను లబ్దిదారుల సమక్షంలో చర్చిస్తారు.

కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయితీ రాజ్ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్, కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి శ్రీ కపిల్ మోరేశ్వర్ పాటిల్ మరియు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ ఫగ్గన్ సింగ్ కులస్తే ఈ వేడుకను ఘనంగా నిర్వహిస్తారు. పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సునీల్ కుమార్, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ (డా.) చంద్ర శేఖర్ కుమార్ మరియు పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖకు చెందిన ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రులు, రాష్ట్ర మంత్రిత్వ శాఖలు/ విభాగాల సీనియర్ అధికారులు, రాష్ట్రాలు/యూటీల పంచాయతీరాజ్ శాఖ, ఎన్ ఐ ఆర్ డి డ పీ ఆర్, ఎస్ ఐ ఆర్ డీ డ పీ ఆర్లు మరియు ఎన్నికైన పంచాయతీ రాజ్ ప్రజాప్రతినిధులు మరియు కార్యదర్శులు కూడా పంచాయతీల ప్రోత్సాహక జాతీయ సదస్సు-కమ్-అవార్డ్ వేడుకలో పాల్గొనడానికి ఆహ్వానించబడ్డారు. దీని తరువాత, సి. సుబ్రమణ్యం ఆడిటోరియం, పూసా, న్యూ ఢిల్లీలోని ఎన్ ఏ ఎస్ సి కాంప్లెక్స్‌లో జాతీయ సమావేశాల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఐఆఇఉ) స్థానికీకరణపై ఇప్పటివరకు సాధించిన విజయాలు మరియు ముందుకు సాగే మార్గాలపై నాలుగు రోజుల చర్చలు జరగనున్నాయి. ఆజాది కా అమృత్ మహోత్సవ్ 2.0 జ్ఞాపకార్థం నేషనల్ పంచాయతీ అవార్డుల వారంలో ప్రణాళిక చేయబడిన జాతీయ సమావేశాల వివరాలు ఈ క్రింది విధంగా ఇవ్వబడ్డాయి:

జాతీయ పంచాయతీ అవార్డులు-2023లోని వివిధ విభాగాల కింద అవార్డు పొందిన పంచాయతీలు, (తి) వ్యక్తిగత ఎల్ ఎస్ డి జి థీమ్‌ల క్రింద పనితీరు ఆధారంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ మొత్తం 9 ఎల్ఎస్‌డిజి థీమ్‌లు మరియు గ్రీన్ ఇనిషియేటివ్‌కి సంబంధించిన ప్రత్యేక కేటగిరీలో నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ (ఔఆూఖూఎఖ) (తితితి) గ్రామ్ ఊర్జా స్వరాజ్ విశేష్ పంచాయత్ పురస్కార్ మరియు (తిల) కార్బన్ న్యూట్రల్ విశేష్ పంచాయితీ పురస్కారం కింద మొత్తం పనితీరును సత్కరిస్తారు ఈ సందర్భంగా అవార్డు నగదును అవార్డు పొందిన పంచాయతీలకు డిజిటల్‌గా బదిలీ చేయబడుతుంది. గౌరవ కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ ద్వారా 'అవార్డ్ గ్రహీత పంచాయతీల అభివృధి పనులపై ఉత్తమ పద్ధతులు' అనే పుస్తకాన్ని విడుదల చేస్తారు బుక్‌లెట్ మొదటి కాపీని గౌరవరాష్ట్రపతికి అందజేస్తారు.

భాగస్వామ్య ప్రజాస్వామ్యాన్ని నిర్ధారించడానికి మరియు సాధికారత కలిగిన వ్యక్తులను మరియు జవాబుదారీ పంచాయితీలుగా పరిణతి చెందించడానికి మరింత బలోపేతం చేయడానికి, నిర్ణయాలను ప్రజల కోసం రికార్డ్ చేయడానికి మరియు అప్‌లోడ్ చేయడానికి కొత్త మొబైల్ అప్లికేషన్ జి ఎస్ నిర్ణయ్ అభివృద్ధి చేయబడింది. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి డ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ ద్వారా గ్రామ సభ నిర్ణయ్ యాప్‌ను ప్రారంభించనున్నారు. జి ఎస్ నిర్ణయ్ యాప్ ద్వారా చేసిన రికార్డింగ్‌లు అవసరమైన చోట లేదా గ్రామసభ సమయంలో చేపట్టే తీర్మానాలకు సంబంధించి తలెత్తే సందేహాల విషయంలో వాస్తవాల ధృవీకరణ మార్గాన్ని అందిస్తాయి. ఇది 73వ రాజ్యాంగ సవరణలో పొందుపరచబడిన వికేంద్రీకృత భాగస్వామ్య ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషించే పంచాయితీల పనితీరులో మరింత పారదర్శకత మరియు సామర్థ్యాన్ని పెంచుతుంది. యాప్ భవిష్యత్ సూచన కోసం విలువైన సమాచార రిపోజిటరీగా కూడా పనిచేస్తుంది.

జాతీయ పంచాయతీ అవార్డుల వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో, రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రులు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు మరియు ఇప్పటివరకు సాధించిన విజయాల సాధనకు సంబంధించి రాష్ట్రాల అభిప్రాయాలు, ఆలోచనలు, వ్యూహాలు మరియు సంసిద్ధతను పంచుకుంటారు. ఈ దిశగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన వివిధ కార్యక్రమాలను పంచుకోవడానికి జాతీయ పంచాయతీ అవార్డుల వారంలో జరిగే సదస్సుల శ్రేణి ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుంది.

జాతీయ పంచాయతీ అవార్డ్స్ వీక్ ప్రారంభోత్సవ కార్యక్రమం యొక్క ప్రత్యక్ష ప్రసార వెబ్‌కాస్ట్ 17 ఏప్రిల్ 2023న న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ నుండి ఉదయం 11:00 గంటలకు వెబ్‌కాస్ట్ లింక్‌లో అందుబాటులో . 2023 ఏప్రిల్ 18 నుండి 21వ తేదీ వరకు థీమాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్‌ల ప్రత్యక్ష ప్రసార వెబ్‌కాస్ట్ కూడా అదే లింక్ ఎనీజూతీరిలో ఉదయం 10 గంటలకు అందుబాటులో ఉంటుంది.

జాతీయ పంచాయితీ అవార్డుల వారంలో మిగిలిన రోజులలో, స్థానికీకరణకు సంబంధించి లబ్ధిదారుల అభిప్రాయాలు, అనుసరణలు, సూచనలు , సంసిద్ధత, సాంకేతిక జోక్యాలు, విజయగాథలు, ఉత్తమ అభ్యాసాలు మరియు అత్యాధునిక అంతర్దృష్టుల కలయికను నేవధ్య సమావేశాల శ్రేణి ప్రదర్శిస్తుంది. పంచాయితీ రాజ్ సంస్థల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఐఆఇఉ). జాతీయ పంచాయతీ అవార్డుల వారోత్సవాల ఐదు రోజుల వేడుకలో ప్రతినిధులందరూ చురుగ్గామరియు ఉత్సాహంగా పాల్గొనడం గ్రామీణ భారతదేశంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలులను స్థానికీకరించే మరియు సాధించే ప్రక్రియను బాగా సులభతరం చేస్తుంది మరియు వేగవంతం చేస్తుంది మరియు ఇతర పంచాయతీలను పెద్ద లక్ష్యాలను సాధించడంలో సహాయపడుతుంది. పేదరికం లేని, ఆరోగ్యవంతమైన, బాల మరియు మహిళా స్నేహపూర్వక, తగినంత తాగు నీటి లభ్యత , పచ్చదనం పరిశుభ్రత , స్వయం సమృద్ధిగా పంచాయతీలను మార్చడంలో విశేషమైన కృషి చేసిన మంచి పనితీరు కనపరిచిన అనేక పంచాయతీలు పునరుద్ధరించిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రక్రియ ద్వారా జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో గుర్తింపు పొందాయి. మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం , సురక్షిత మరియు సువరిపాలన ఉన్న పంచాయతీలు, తమ అనుభవాలు, కీలక విజయాలు, సుస్థిరత కోసం రోడ్‌మ్యాప్‌ను దేశవ్యాప్తంగా ఉన్న పంచాయతీరాజ్ సంస్థల ప్రతినిధులతో పంచుకుంటాయి.

స్వాతంత్ర భారతదేశ 75వ వార్షికోత్సవానికి 75 వారాల కౌంట్‌డౌన్‌ను ప్రారంభించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అధికారిక ప్రయాణం ప్రారంభించిన 12 మార్చి, 2021న నుండి, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ గురించి గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. పంచాయితీ రాజ్ సంస్థల క్రియాశీల ప్రవేయాన్ని నిర్ధారించడానికి రాష్ట్రాలు/యుటిల పంచాయతీ రాజ్ శాఖలను భాగస్వాములను చేయడం ద్వారా ఆకాం వేడుకల రెండవ సంవత్సరం (ంఐంఓ 2.0), ప్రతి భారతీయుడి జీవితాలను స్పృశించేలా ఈ కార్యక్రమం యొక్క విస్తృతిని మరింత విస్తరించాలని భావించబడింది. అధిక జన్ భాగీదారి ద్వారా ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇవ్వబడింది నవీన భారతదేశం యొక్క దృక్పథాన్ని వ్యక్తీకరించే మరియు ప్రతి భారతీయుడి హృదయ స్పందనను ప్రతిధ్వనించే ఇతివృత్తాలపై దీర్ఘకాలిక ప్రచారాలను నిర్వహించడం కొత్త విధానం.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా వివిధ కార్యక్రమాలను చేపట్టడంలో పంచాయతీ రాజ్ సంస్థల క్రియాశీల భాగస్వామ్యంతో, గ్రామీణ ప్రజానీకానికి చేరువ కావడం మరియు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ యొక్క ప్రాముఖ్యత మరియు లక్ష్యాల గురించి వారికి అవగాహన కల్పించడం సాధ్యమైంది. గ్రామీణ భారతదేశంలోని పంచాయతీరాజ్ సంస్థల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఐఆఇఉలు) స్థానికీకరణకు తగిన, అనుకూలమైన మరియు సానుకూల వాతావరణాన్ని సృష్టించేందుకు పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ గట్టి ప్రయత్నాలు చేసింది మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల భావనను ప్రజల్లో వ్యాప్తి చేయడంలో గ్రామీణ ప్రజానీకం - గ్రామీణ భారతదేశం యొక్క కలలు మరియు ఆకాంక్షలను సాకారం చేయడం లో విజయవంతమైంది.

గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ సంస్థల ద్వారా స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (ఎల్ఎన్‌డిజి) స్థానికీకరణలో పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ముందంజలో ఉంది మరియు పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ బహుళ లబ్దిదారులను ఏకతాటిపైకి తీసుకురావడంలో, స్పష్టమైన వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించడంలోగ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను (ఐఆఇఉలు) స్థానికీకరించడానికి ఐక్యరాజ్యసమితి సంస్థల సాంకేతిక సహాయాన్ని వేగవంతం చేయడం లో నిరంతరం ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది.

ప్రధాన మంత్రి ఇచ్చిన స్పష్టమైన పిలుపుకు ప్రతిస్పందనగా, పంచాయితీ రాజ్ సంస్థలు పంచాయితీ-నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించడం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఐఆఇఉలు) సరైన మార్గంలో సమన్వయం చేయడం మరియు స్థానిక వ్యూహం మరియు సంపూర్ణ పంచాయతీ అభివృద్ధి ద్వారా ఎస్ డి జి లను సాధించడం కోసం ప్రణాళిక మరియు దాని సరైన అమలు కోసం పని చేయడం ప్రారంభించాయి.

పంచాయతీల ప్రోత్సాహక పథకం పునరుద్ధరించిన కేంద్ర ప్రాయోజిత పథకం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఖీఊం) లోని ముఖ్య భాగాలలో ఒకటి. ఈ పథకం కింద, వివిధ ప్రాధాన్యతా రంగాలు/థీమ్‌ల కింద వారి పనితీరుకు గుర్తింపుగా అవార్డు గెలుచుకున్న పంచాయతీలకు ఆర్థిక ప్రోత్సాహకాలతో సహా ఉత్తమ పనితీరు కనబరిచిన పంచాయతీలకు 'జాతీయ పంచాయతీ అవార్డులు' ఇవ్వబడతాయి. గత సంవత్సరం, ఎల్ ఎస్ డి జి ల యొక్క తొమ్మిది థీమ్‌లతో ఒక బహుళ-స్థాయి పోటీని ఏర్పాటు చేయడానికి జాతీయ పంచాయతీ అవార్డుల ఫార్మాట్, విధానాలు మరియు వర్గాలను సమగ్రంగా సవరించారు. ఇది ఎల్ఎన్‌డిజిల సాధన వేగాన్ని వేగవంతం చేయడంలో సహాయపడుతుందని భావించబడింది. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. దీని ప్రకారం, పంచాయతీలను పేదరికం లేని, ఆరోగ్యవంతమైన, బాలలు మరియు మహిళా స్నేహపూర్వక పంచాయితీలు , తగినంత తాగు నీరు లభ్యత , పచ్చదనం పరిశుభ్రత, స్వయం సమృద్ధి తో కూడిన మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం సురక్షిత మరియు సుపరిపాలన లో వంటి వివిధ నేపథ్య రంగాలలో చేసిన విశిష్ట కార్యక్రమాలకు ఈ సంవత్సరం జాతీయ పంచాయతీ అవార్డులు అందజేయబడతాయి. పంచాయతీలు. భారతదేశాన్ని స్వావలంబన కలిగిన దేశంగా మార్చాలనే గౌరవ ప్రధానమంత్రి దృష్టిని ముందుకు తీసుకువెళుతూ, ఎల్ఎస్‌డిజిల యొక్క తొమ్మిది ఇతివృత్త రంగాలలో వారి ఆదర్శప్రాయమైన పనితీరు ఆధారంగా పంచాయితీలను ప్రోత్సహించడానికి పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ యొక్క సమిష్టి ప్రయత్నాలకు అనుబంధంగా మరియు సాధించే దిశగా పురోగతిని వేగవంతం చేస్తాయి. ఐక్యరాజ్యసమితి 2030 ఎజెండాకు అనుగుణంగా స్వయం-అధారిత పంచాయతీల ఏర్పాటుకు ఎల్ ఎన్ డి జి లు లక్ష్యంగా పెట్టుకున్నాయి.

స్వలింగ సంపర్కుల వివాహాలకు చట్ట బద్ధత కల్పించలేము : కేంద్రం

న్యూఢిల్లీ ఏప్రిల్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: స్వలింగ సంపర్కుల వివాహాలకుచట్టబద్ధత కల్పించలేమని ఇవాళ మరోసారి కేంద్రం స్పష్టం చేసింది. ఆడ, మగ మధ్య జరిగే పెళ్లిళ్లను మాత్రమే వ్యవస్థ గుర్తిస్తుందని కేంద్రం సుప్రీంకోర్టులో తెలిపింది. ప్రస్తుతం ఉన్న వివాహ వ్యవస్థతో సమానంగా గే వివాహాలను చూడలేమని, ఇది ప్రతి పౌరుడి ప్రయోజనాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని కోర్టు పేర్కొన్నది. సేమ్ సెక్స్ మ్యారేజీలకు గుర్తింపు కల్పిస్తే అప్పుడు వివాహ చట్టాన్ని సంపూర్ణంగా మార్చాల్సి వస్తుందని కోర్టు తెలిపింది.స్వలింగ సంపర్కుల వివాహాలపై దాఖలైన పిటీషన్లకు కౌంటర్‌గా సుప్రీంలో కేంద్రం అఫిడవిట్ వేసింది. అయితే గే మ్యారేజీలపై వేసిన పిటీషన్లు కేవలం పట్టణ ఎలైట్ వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే అవుతాయని, సామాజిక ఆమోదం కోసం ఆ పిటీషన్లు వాళ్లు వేశారని కేంద్రం తన అఫిడవిట్‌లో తెలిపింది.

గే మ్యారేజీల గురించి పార్లమెంట్‌లో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం చెప్పింది.చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ ఎస్‌కే కౌల్, రవీంద్ర భట్, హిమా కోహ్లీ, పీఎస్ నర్సింహాలతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టింది. గే మ్యారేజీలకు చట్టబద్ధత కల్పించకపోవడం వివక్ష కాదు అని, ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ వివాహాలకు గుర్తింపు ఉందని, భారతీయ సామాజిక కోణంలోనూ పెళ్లికి ప్రత్యేక విశిష్టత ఉందని, హిందూ మత చట్టాల్లోని అన్ని శాఖల్లో ఆడ,మగ పెళ్లిని పవిత్రంగా చూస్తారని కేంద్రం తెలిపింది. ఇస్లాం మతంలోనూ పెళ్లి ఓ కాంట్రాక్టే అయినా, ఆ ఒప్పందం పవిత్రమైందని, కేవలం ఆడ, మగ మధ్య జరిగే పెళ్లిళ్లకు మాత్రమే ఆ మతంలోనూ ఆమోదం ఉందని కేంద్రం తన అఫిడవిట్‌లో వెల్లడించింది.

అన్నంత పనీ చేసిన డీఎంకే...

- అన్నామలైపై రూ. 500 కోట్లకు.. పరువు నష్టం దావా

చెన్నై ఏప్రిల్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తమిళనాడు బీజేపీ శాఖ అధ్యక్షుడు అన్నామలై డీఎంకే ఫైల్స్ పేరుతో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై చేసిన ఆరోపణలపై డీఎంకే కన్నెర్ర చేసింది. అన్నామలైకి లీగల్ నోటీసులు పంపింది. 500 కోట్ల రూపాయలకు పరువు నష్టం దావా వేసింది. డీఎంకే 1.34 లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందంటూ అన్నామలై ఆరోపించారు.రెండు రోజుల క్రితం అన్నామలై డీఎంకై ఫైల్స్ విడుదల చేశారు. ముమ్మందు మరిన్ని ఫైల్స్ విడుదల చేస్తామన్నారు. చెన్నైలో మొదటి దశ మెట్రోరైలు ప్రాజెక్టు టెండర్‌ను ఓ సంస్థకు కేటాయించి ఎన్నికల నిధుల కోసం రూ.200 కోట్ల మేరకు ముడుపులు స్వీకరించినట్లు అన్నామలై స్టాలిన్‌పై ఆరోపణలు చేశారు. డీఎంకే ఫైల్స్ పేరుతో డీఎంకే ఎంపీలు, మంత్రుల ఆస్తులు, అక్రమార్జనల వివరాలను విడుదల చేశారు. 2006 నుండి 2011 వరకు డీఎంకే ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చెన్నైలో మొదటి దశ మెట్రోరైలు ప్రాజెక్టు పనులు చేపట్టేందుకు అనుమతి లభించిందని, ఆ ప్రాజెక్టు కోసం జికా సంస్థ 59 శాతం, కేంద్ర ప్రభుత్వం 15 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 21 శాతం మేరకు నిధులు కేటాయించాయని, ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.14 వేల కోట్లుగా నిర్ణయించారని, ఆ తర్వాత ఎన్నికలు జరిగేందుకు 6 నెలల వ్యవధి ఉన్న సమయంలో అత్యవసరంగా టెండర్లు రూపొందించారని చెప్పారు. 2010 మే ఐదున కేంద్ర ప్రభుత్వం ఎక్జిమ్ పాలసీని తీసుకువచ్చిందని, విదేశీ సంస్థలు టెండర్ కోసం ప్రయత్నిస్తే ఆ టెండర్‌ను ఎలా అంచనా వేయాలనే నియమాలను ఎగ్జిమ్ పాలసీలో పేర్కొన్నారని అన్నామలై వివరించారు. ఎగ్జిమ్ పాలసీ అమలులోకి వచ్చిన తొమ్మిది రోజులలోపునే అంటే 2010 మే 14న టెండర్లు జారీ చేశారని చెప్పారు. నాడు అందులో మూడు సంస్థలు పాల్గొన్నాయని, టెండర్లు కొద్ది రోజులపాటు తెరవని సమయంలో ఓ సవరణ తీసుకువచ్చారని, ఆ మేరకు టెండర్‌లో కస్టమ్స్ సుంకం అదనంగా చేర్చుతూ సవరణ తీసుకువచ్చారన్నారు. ఆలోపున ఫైనాన్షియల్ బిడ్‌ను సమర్పించటం పూర్తయ్యిందని, అయితే ఎగ్జిమ్ పాలసీ మేరకు కస్టమ్స్ పన్నును చేర్చకూడదనే షరతు ఉందని, ఇక కస్టమ్స్ పన్నును చేర్చకమునుపు రూ.1417 కోట్ల మేరకు చైనాకు చెందిన ఓ సంస్థ టెండర్‌కు అర్హత కలిగి ఉండటంతో, చైనా సంస్థ తర్వాతి స్థానంలో అంటే రెండో స్థానంలో రూ.1434 కోట్ల ఆఫర్‌తో ఆల్‌స్టామ్ సంస్థ ఉండేదని, కస్టమ్స్ పన్నును చేర్చిన దరిమిలా రెండో స్థానంలో ఉన్న ఆల్‌స్టామ్ సంస్థ మొదటి స్థానానికి చేరుకుందని, టెండర్ ముగిసిన తర్వాత కస్టమ్స్ పన్నుల మొత్తాన్ని తిరిగి ఇచ్చేశారని, కానీ టెండర్‌ను ఆల్‌స్టామ్ సంస్థకే అప్పగించారని అన్నామలై ఆరోపించారు. ఆల్‌స్టామ్ సంస్థ ముడుపుల ద్వారానే టెండర్లు దక్కించుకోవడటం అనవాయితీ అని, ఆ కారణంగానే అమెరికాలో ఆ సంస్థకు 771 మిలియన్ డాలర్ల జరిమానా కూడా విధించారని చెప్పారు. ఈ వ్యవహారంలో ఆల్‌స్టామ్ సంస్థ ముఖ్యమంత్రి స్టాలిన్‌కు రూ.200 కోట్లు చెల్లించినట్లు ఆరోపించారు. ఆ ముడుపులు రెండు దేశాలకు చెందిన షెల్ సంస్థల ద్వారా అందాయని పేర్కొన్నారు. 2011 శాసనసభ ఎన్నికల విరాళం రూపంలో రూ.200 కోట్ల ముడుపులు చెల్లించారని ఆయన తెలిపారు.డీఎంకే అవినీతి గురించి సీబీఐకి తాను త్వరలో ఫిర్యాదు చేయనున్నానని, మెట్రోరైలు ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం 15 శాతం నిధులు కేటాయించడ వల్ల ఈ కేసును సీబీఐ విచారణ జరిపేందుకు వీలుందని కూడా అన్నామలై చెప్పారు.వాస్తవానికి అన్నామలై ఆరోపణలు చేసిన రోజే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎంకే హెచ్చరించింది. అన్నంత పనీ చేసింది. లీగల్ నోటీసులపై అన్నామలై స్పందించాల్సి ఉంది.

ముంబైలో ఇండియా స్టీల్ 2023 ఈవెంట్‌ని ప్రారంభించనున్న కేంద్ర ఉక్కు మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ, వాణిజ్య శాఖ, కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ మరియు పరిశ్రమల ఛాంబర్ ఫిక్కీ సహకారంతో ఇండియా స్టీల్ 2023, ఉక్కు పరిశ్రమపై కాన్ఫరెన్స్ మరియు అంతర్జాతీయ ప్రదర్శనను ఏప్రిల్ 19-21, 2023 వరకు ముంబైలోని గోరేగావ్‌లోని ముంబై ఎగ్జిబిషన్ సెంటర్ నిర్వహిస్తోంది. ఉక్కు పరిశ్రమలో తాజా పరిణామాలు, సవాళ్లు మరియు అవకాశాల గురించి చర్చించడానికి పరిశ్రమ నాయకులు, విధాన రూపకర్తలు మరియు నిపుణులను ఒకచోట చేర్చడం ఈ ఈవెంట్ లక్ష్యం. ఏప్రిల్ 19, 2023న ఇండియా స్టీల్ 2023 ప్రారంభ సెషన్‌ను కేంద్ర పౌర విమానయాన మరియు ఉక్కు మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా, భారత ప్రభుత్వ ఉక్కు, మరియూ గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ ఫగ్గన్ సింగ్ కులస్తే, శ్రీ నాగేంద్ర నాథ్ సిన్హా, ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి, సీనియర్ ప్రభుత్వ అధికారులు మరియు విశిష్ట వక్తలు, శ్రీ సుభ్రకాంత్ పాండా (అధ్యక్షుడు, ఫిక్కీ), మరియు శ్రీమతి సోమ మొండల్ (ఛైర్‌పర్సన్, సెయిల్ మరియు చైర్, ఫిక్కీ స్టీల్ కమిటీ) తదితరులుపాల్గొని ప్రసంగిస్తారు. ఈ ఈవెంట్ సందర్భంగా, ఉక్కురంగంలో తాజా ఉత్పత్తులు మరియు ఆవిష్కరణలను ప్రదర్శించే ప్రదర్శన కూడా ఏకకాలంలో నిర్వహించబడుతుంది. మూడు రోజుల వ్యవధిలో జరిగే ఈ ఈవెంట్‌లో వివిధ అంశాలను కవర్ చేసే ఇన్ఫర్మేటివ్ సెషన్‌లలో పాల్గొనడానికి అవకాశం ఉంటుంది.

ఇండియా స్టీల్ 2023 సందర్భంగా, ''రవాణా మౌలిక సదుపాయాల కల్పన ", "భారత ఉక్కు పరిశ్రమకు డిమాండ్ ", "గ్రీన్ స్టీల్ ద్వారా సుస్థిరత లక్ష్యాలు: సవాళ్లు మరియు భవిష్యత్ మార్గం,'' ''సహకార విధానం అనుకూల విధానం, భారతీయ ఉక్కు కోసం కీలకమైన అంశాలు,'' మరియు "ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంపొందించడానికి సాంకేతిక పరిష్కారాలు'' వంటి అంశాలను కవర్ చేస్తూ, ఇండియా స్టీల్ 2023 లో ముఖ్యమైన సెషన్‌లు నిర్వహించబడతాయి.

ప్రతి సెషన్ భారతీయ ఉక్కు రంగంలోని సవాళ్లు మరియు అవకాశాలను పరిష్కరించే లక్ష్యంతో పరిశ్రమ నాయకులు, ప్రభుత్వ అధికారులు మరియు నిపుణుల మధ్య లోతైన చర్చలను సులభతరం చేస్తుంది. సెషన్‌లు లబ్దిదారులకు ఆలోచనలు, అంతర్దృష్టులు మరియు అనుభవాలను మార్పిడి చేసుకోవడానికి వేదికను అందిస్తాయి, పరిశ్రమ యొక్క భవిష్యత్తు వృద్ధికి సహకారం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయి.ఇండియా స్టీల్ 2023 ఉక్కు పరిశ్రమ యొక్క ముఖ్య సమస్యలపై రౌండ్‌టేబుల్ చర్చల శ్రేణిని కూడా నిర్వహిస్తుంది.

ఇండియా స్టీల్ 2023 ఎగ్జిబిషన్ భారతీయ ఉక్కు పరిశ్రమ నుండి అధునాతన సాంకేతికతలు, ఉత్పత్తులు మరియు పరిష్కారాలను ప్రదర్శిస్తుంది. ఈ ద్వైవార్షిక ఈవెంట్ కు హాజరైన వారికి పరిశ్రమల ప్రముఖులతో కలవడానికి, భవిష్యత్ వృద్ధి అవకాశాలపై అంతర్దృష్టులను పొందేందుకు మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ ఉక్కు పరిశ్రమ సహకారం కోసం అవకాశాలను అన్వేషించడానికి ఒక ప్రత్యేక వేదికను అందిస్తుంది. ఇండియా స్టీల్ 2023 గురించి మరింత సమాచారం కోసం మరియు ఈవెంట్ కోసం నమోదు చేసుకోవడానికి, దయచేసి www.indiasteelexpo.inని సందర్శించండి.

ఉత్తమ పంచాయితీగా ముక్రా -కే గ్రామం - అవార్డు స్వీకరించిన సర్పంచ్

ఆదిలాబాద్, ఏప్రిల్ 17:ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా -కే గ్రామపంచాయితీ ఉత్తమ గ్రామపంచాయితీగా ఎన్నికైంది.. ఢిల్లీలో గ్రామ్ ఊర్జా స్వరాజ్ విశేష్ పంచాయత్ పురస్కార్ అవార్డును ముక్రా -కే గ్రామపంచాయితీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్, సిబ్బంది శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర హోం-సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా చేతులమీదుగా డాక్టర్ అప్పాసాహెబ్ ధర్మాధికారికి 'మహారాష్ట్ర భూషణ్-2022' అవార్డు ప్రదానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:కేంద్ర హోం-సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా ఇవాళ మహారాష్ట్రలోని రాయ్‌గఢ్‌లో డాక్టర్ అప్పాసాహెబ్ ధర్మాధికారికి "మహారాష్ట్ర భూషణ్-2022'' పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడణవీస్‌తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ అమిత్ షా ప్రసంగిస్తూ- ప్రజా జీవితంలో ఎలాంటి కీర్తి కాంక్ష లేకుండా సంఘసేవ చేసిన సామాజిక సేవకుడుగా అప్పాసాహెబ్పై ప్రజల్లో అపార గౌరవాదరాలు ఉన్నాయన్నారు. త్యాగం, అంకితభావంతో అప్పాసాహెబ్ చేసిన సేవే ఆయనకు అటువంటి గౌరవం, ఆదరణను తెచ్చిపెట్టినట్లు ఆయన వ్యాఖ్యానించారు. అప్పాసాహెబ్‌పై ప్రజలకుగల ప్రేమ

ఓపెన్ ఇంటర్ పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

ఖమ్మం, ఏప్రిల్ 17: (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో ఓపెన్ ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్ అన్నారు. సోమవారం ఐడిఓసి అదనపు కలెక్టర్ చాంబర్‌లో అధికారులతో అదనపు కలెక్టర్ ఓపెన్ ఇంటర్, పదోతరగతిపరీక్షల నిర్వహణపైసమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం పరీక్షలు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో 25 ఏప్రిల్ నుండి 04మే2023వరకు ఓపెన్ ఇంటర్, పదోతరగతి పరీక్షలు జరగనున్నట్లు ఆయనతెలిపారు.ఓపెన్ ఇంటర్‌కు సంబంధించి1278మంది, పదవతరగతి పరీక్షలకు 810మె త్తం2095 మంది బాల,బాలికలు పరీక్షలు రాయనున్నట్లు,వీటి నిర్వహణకు14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఉ.9.00నుండి మ.12.00గంటలవరకు పరీక్షలు జరుగుతాయని,విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని ఆయన సూచించారు.ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులు ఏర్పాట్లు చేయాలని,వేసవి దృష్టా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని,ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు,ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు.జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వచేయుటకు పోలీస్ స్టేషన్లలో తగిన ఏర్పాట్లు చేయాలని,వటిష్ట బందోబస్తు చేపట్టాలని ఆయన అన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.సెంటర్లలో మాస్ కాపీయింగ్, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదని ఆయన అన్నారు.ఫ్లైయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరుపై నిఘా వుంచాలని,144 సెక్షన్ అమలు చేయాలని,పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలని ఆయన అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీరు,ఫ్యాన్లు, లైట్లు సరిఅయిన విధంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ సజావుగా చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ నుండి సహాయ సంచాలకులు ఎం.వి.చారీ,జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అ ది క ా రి ణ ి డా.బి.మాలతి,పోలీసు,పోస్టల్, విద్యుత్ శాఖల డి.సి.టి.ఓ ఎస్ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత్ సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమానికి నాంది పలికింది: సోమ్‌నాథ్‌లో రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత్ సాంస్కృతికి పునరుజ్జీవనోద్యమానికి నాంది పలికింది. రక్షణమంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ 17 ఏప్రిల్, 2023న గుజరాత్‌లోని సోమనాథ్‌లో జరుగుతున్న సౌరాష్ట్ర-తమిళ సంగమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ పేర్కొన్నారు. దేశంలోని శతాబ్దాల పురాతనమైన సంప్రదాయాలను, సంస్కృతులను ప్రజలతో అనుసంధానం చేసేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని ఆయన అన్నారు. భారతదేశపు పాతుకుపోయిన సంప్రదాయాలు శక్తిని ఐక్యతను, ఎటువంటి సవాలునైనా ఎదుర్కొనే దక్షతను సామర్థ్యాన్ని అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

సరిహద్దుల భద్రత, ఆహారం, ఇంధనం, పర్యావరణం, సైబర్, అంతరిక్షం వంటి అంశాల భద్రతతో సమానంగా సాంస్కృతిక భద్రతను కలిగి ఉండాల్సిన అవసరాన్ని రక్షణ మంత్రి నొక్కి చెప్పారు. ప్రభుత్వం సాంస్కృతిక భద్రతకు ప్రాధాన్యమిస్తోందని, అదే సమయంలో సాంస్కృతిక ఐక్యతను కాపాడుకోవడంపై ప్రత్యేక దృష్టిని పెడుతోందని ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని సౌరాష్ట్ర, తమిళనాడుల సంగమంగా-భారతదేశ సాంస్కృతిక ఐక్యత వేడుకగా, ఏక్‌భారత్, శ్రేష్ఠ భారత్‌కు ప్రదీప్తమైన ఉదాహరణగా ఆయన అభివర్ణించారు.

నూతన ఆలయ కమిటీకి అభినందనలు తెలిపిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, ఏప్రిల్ 17:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు శ్రీ సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు కమిటీ నూతన కార్యవర్గం సోమవారం రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని వీడియో'న్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

వైర్మన్ బచ్చు మురళీకృష్ణ,డైరెక్టర్లు గోధుమల శ్రీనివాసరావు, చల్లా సత్యనారాయణ,ఆకుల మల్లికార్జున్ రావు, గర్నీ రవికుమార్,గండమల్ల సంగయ్య,పులిపాటి సంపత్,మిట్టపల్లి శ్రీనివాసరావు,రంగరాజు ఊర్మిళ, పి ల్లుట్ల మంజుల లను అభినందించారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని,ఆలయంకు వచ్చే భక్తులకు మంచి సేవలు అందించాలని కోరారు.

న్యూఢిల్లీలో జరుగనున్న అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల రవాణా మంత్రులతో సమావేశానికి అధ్యక్షత వహించనున్న కేంద్ర రోడ్డు రవాణా & హైవేల మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల రవాణా మంత్రులతో న్యూఢిల్లీలో సోమవారం జరుగనున్న సమావేశానికి కేంద్ర రోడ్డు రవాణాడ హైవేల మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి (రోడ్డు రవాణాడ హైవేలు), రోడ్డు రవాణా డ హైవేల మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారులు, ప్రధాన కార్యదర్శి / కార్యదర్శి (రవాణా) డ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రవాణా కమిషనర్లు కూడా పాల్గొననున్నారు.

సరుకు డ ప్రజల కదలికలు సాఫీగా సాగేందుకు తోడ్పడడం, ఆర్థిక కార్యకలాపాలు సమర్థవంతంగా కొనసాగడం, ప్రజల మధ్య ఐక్యత, సమన్వయం, దేశాన్ని సమగ్రాభివృద్ధి దిశగా మళ్లించడం ద్వారా రోడ్డు రవాణా మన దేశ అభివృద్ధిలో ప్రముఖ పాత్రను పోషిస్తుంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో రోడ్డు రవాణా రంగం నమ్మశక్యం కాని పురోగతిని సాధించినప్పటికీ, మరింత అర్థవంతమైన, భారీ ప్రభావాన్ని చూపేందుకు అత్యంత సంభావ్యత ఉంది.

సాంకేతిక పురోగతికి అనుగుణంగా, రోడ్డు రవాణాడ హైవేల (ఎంఒఆర్‌టిహెచ్) మంత్రిత్వ శాఖ భారత దేశంలో భవిష్యత్ సంసిద్ధత కలిగిన రోడ్డు రవాణాను అభివృద్ధి చేసే ఉద్దశంతో పలు చర్యలు తీసుకుంది. భద్రతడ సుస్థిరత అనేవి ఈ చర్యలకు చోదకంగా ఉంది.

తుక్కు అయిన వాహనాల నుంచి విలువైన ముడిపదార్థాలను సంగ్రహించడం ద్వారా వనరుల పునర్వినియోగాన్ని ప్రోత్సహించేందుకు వాలెంటరీ వెహికల్- ఫ్లీట్ మోడర్నైజేషన్ ప్రోగ్రామ్ (వి-విఎంపి)ను ప్రారంభించి, తద్వారా వర్తుల ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం.

ఎలక్ట్రిక్ (విద్యుత్) వాహనాలకు ప్రోత్సాహకాలు, ఉదజని, ఎతెనాల్ మిశ్రమాలు, బయో సిఎన్‌జి తదితరాలు, హరిత హైవేల అభివృద్ధి తదితరాల చొరవల ద్వారా పునరుత్పాదక ఇంధనం, డీకార్బొనైజేషన్ (కర్బనరహితం) ప్రోత్సహించేందుకు విస్తృత చర్యలను చేపడుతున్నారు.

రోడ్డు భద్రత కోసం రోడ్డు భద్రత ఆడిట్, నివారణ/ దిద్దుబాటు చర్యలు, వాహనాలలో భద్రతా లక్షణాలకు అవకాశం, ఎలక్ట్రానిక్ పర్యవేక్షణ డ అమలు, డ్రైవర్ శిక్షణా సంస్థల ఏర్పాటు, నిబంధనలు పాటించే వారి భద్రత కోసం నియమాలు తదితరాలు వంటి అనేక చొరవలను చేపట్టడం జరిగింది.

పైన పేర్కొన్న సమావేశం రవాణా సంబంధిత అనేక సమస్యలను చర్చించేందుకు, పరస్పర సహకారం, సంప్రదింపుల ద్వారా నవీన డ వినూత్న పరిష్కారాలను కనుగొనేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ తరహా సమావేశం ఫెడరలిజం పునాదులను బలోపేతం చేసేందుకు మాత్రమే కాక, అందరి ప్రయోజనం కోసం కేంద్ర, రాష్ట్ర/ కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాల మధ్య మరింత లోతైన సమన్వయ, సహకారాలను పెంపొందించేందుకు అవకాశాన్ని ఇస్తుంది.

క్రీడలతో మానసికోల్లాసం.. సిపి రెమా రాజేశ్వరి

కరీంనగర్, ఏప్రిల్ 17: క్రీడలతో మానసికల్లాసం పెంపొందుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి పేర్కొన్నారు. సోమవారం గోదావరిఖనిలోని సింగరేణి స్టేడియంలో రామగుండం కమిషనరేట్ స్థాయి స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడా పోటీల వల్ల పోలీస్ శాఖలో అధికారులు, సిబ్బందిలో దాగి ఉన్న ప్రతిభ బహిర్గతం అవడంతో పాటు శారీరకదారుఢ్యం పెంపొందుతుందన్నారు. క్రీడల్లో గెలుపోవటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మంచిర్యాల డీజీపీలు వైభవ్ గైక్వాడ్, సుధీర్, ఏసీపీలు మహేష్, నరేందర్, తిరుపతిరెడ్డి, మోహన్, సదయ్య లతోపాటు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

భారత్ అధ్యక్షతన 100 వ జీ-20 సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం ముఖ్యమైన మైలురాయి దాటింది. భారతదేశం అధ్యక్షతన 100వ జీ-20 సమావేశం జరిగింది. వారణాసిలో (ఓఆూ) సమావేశం జరిగింది. మరో రెండు జీ-20 సమావేశాలు కూడా ఈ రోజు జరిగాయి. .ఆరోగ్య సేవలపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం గోవాలో, డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం హైదరాబాద్‌లో జరిగాయి.

2022 నవంబర్ 16న బాలిలో జరిగిన సదస్సులో జీ-20 అధ్యక్ష బాధ్యతలను భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి అప్పగించారు. ఏడాది పాటు భారతదేశం జీ-20 అధ్యక్ష హోదాలో కొనసాగుతుంది. 2022 డిసెంబర్ 1న జీ-20 అధ్యక్ష బాధ్యతలు స్వీకరించింది. 2023 నవంబర్ 30 వరకు భారతదేశం జీ-20 అధ్యక్ష హోదాలో విధులు నిర్వర్తిస్తుంది. ''వసుధైక కుటుంబకం''-''ఒక భూమి ఒకే కుటుంబం.ఒకే భవిష్యత్తు'' నినాదంతో భారతదేశం జీ-20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టింది. భారతదేశ జాతీయ జెండాలో ఉన్న మూడు రంగులతో జీ-20 లోగో రూపొందింది. సవాళ్ల మధ్య పర్యావరణ హిత అభివృద్ధి సాధన అంశాన్ని లోగో సూచిస్తుంది.

జీ-20 లో 19 దేశాలు (అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారతదేశం, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, రష్యా, సౌదీఅరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా) సభ్యత్వం కల్గి ఉన్నాయి. ప్రపంచ జీడీపీ లో 85% కలిగి ఉన్న జీ-20 దేశాలు ప్రపంచ వాణిజ్యంలో 75% పైగా వాటా కలిగి ఉన్నాయి. ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతుల మంది జీ-20 దేశాల్లో నివసిస్తున్నారు. ఉన్నారు.సభ్యత్వం కలిగి ఉన్నాయి.

భారతదేశం అధ్యక్షతన జరుగుతున్న జీ-20 సమావేశాల్లో ప్రతినిధులు వ్యక్తిగతంగా పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఇంతవరకు జరిగిన జీ-20 సమావేశాల్లో 110 దేశాలకు చెందిన దాదాపు 12,300 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. జీ-20 సభ్య దేశాలు, 9 ఆహ్వానిత దేశాలు, 14 అంతర్జాతీయ సంస్థలకు చెందిన ప్రతినిధులు సమావేశాల్లో పాల్గొన్నారు. ఇంతవరకు జరిగిన 100 జీ-20 సమావేశాలు 28 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 41 నగరాల్లో జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్రపాలిత ప్రాంతాల సహకారంతో దేశవ్యాప్తంగా జీ-20 సమావేశాలు విజయవంతంగా జరిగాయి. జీ-20 అధ్యక్ష హోదాలో దేశంలో దాదాపు 60 నగరాల్లో విదేశీ ప్రతినిధులు పాల్గొనే 200 కి పైగా జీ-20 సంబంధిత సమావేశాలకు భారతదేశం ఆతిథ్యం ఇస్తుంది. భౌగోళిక పరంగా ఇంతవరకు ఇంత భారీ విస్తీర్ణంలో గతంలో జీ-20 సమావేశాలు జరగలేదు.విస్తృత స్థాయిలో చర్చలు జరిగేలా చూసేందుకు మొత్తం 13 షెర్పా ట్రాక్ వర్కింగ్ గ్రూపులు, 8 ఫైనాన్స్ ట్రాక్ వర్క్ స్ట్రీమ్‌లు, 11 ఎంగేజ్‌మెంట్ గ్రూప్‌లు, 4ఇనిషియేటివ్‌లు ఏర్పాటయ్యాయి. అధ్యక్ష హోదాలో భారతదేశం జీ-20 లో తొలిసారిగా విపత్తు ప్రమాద తగ్గింపు పై వర్కింగ్ గ్రూప్ ఏర్పాటయింది. స్టార్ట్ అప్ 20 వర్కింగ్ గ్రూప్ తో సహా ముఖ్య శాస్త్రవేత్తల రౌండ్ టేబుల్ కూడా తొలిసారిగా ఏర్పాటయ్యాయి. ప్రైవేటు రంగం, విద్యా రంగం, ప్రజలు, యువత, మహిళల మధ్య చర్చలు జరగడానికి వీలు కల్పించే 11 ఎంగేజ్‌మెంట్ గ్రూప్ సమావేశాల్లో పార్లమెంట్ సభ్యులు,ఆడిట్ అధికారులు, స్థానిక పట్టణ సంస్థల అధికారులు పాల్గొంటారు.

ఇంతవరకు మూడు మంత్రుల స్థాయి సమావేశాలు జరిగాయి. మొదటి సమావేశం 2023 ఫిబ్రవరి 24-25 తేదీల్లో బెంగుళూరు లో జరిగింది.జీ-20 విదేశాంగ మంత్రుల సమావేశం 2023 మార్చి 1-2 న న్యూఢిల్లీలో జరిగింది. ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల రెండవ సమావేశం 2023 ఏప్రిల్ 12,13 తేదీల్లో వాషింగ్టన్ లో జరిగింది. రెండు షెర్పా సమావేశాలు ఉదయపూర్ (2022 డిసెంబర్ 4-7 తేదీలు), కుమారకోమ్ (30 మార్చి ? 2 ఏప్రిల్ 2023) లో జరిగాయి. ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్లు, విదేశాంగ మంత్రుల సమావేశం, షెర్పా సమావేశాలకు సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలకు చెందిన ప్రతినిధులు రికార్డు స్థాయిలో హాజరయ్యారు. 28 దేశాలకు చెందిన విదేశాంగ మంత్రులు (18 జీ-20 సభ్య దేశాలు, 9 అతిథి దేశాలు, ఏయూ చాయ్ -కొమొరోస్), రెండు దేశాలకు చెందిన విదేశీ వ్యవహారాల డిప్యూటీ/సహాయ మంత్రులు (జపాన్, రిపబ్లిక్ అఫ్ కొరియా) విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరయ్యారు. జీ-20 దేశాలు గుర్తించిన ప్రాధాన్యతా అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపిన విదేశాంగ మంత్రుల సమావేశం ముఖ్యమైన అంశాలపై నిర్ణయాలు తీసుకుంది. ఎమ్ బి డి సంస్కరణల అమలు, మొదటి ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశంలో రుణ అంశాలు, బహుళ స్థాయి సంస్కరణలు, అభివృద్ధి సహకారం,ఆహారం, ఇంధన భద్రత, తీవ్రవాద నిరోధం,కొత్తగా ఎదురవుతున్న సవాళ్లు, సమస్యలు, ప్రపంచ స్థాయి నైపుణ్యాభివృద్ధి, విపత్తు ప్రమాద తీవ్రత తగ్గింపు అంశంపై విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆమోదించిన అంశాలపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది.

దక్షిణ దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలు, అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలని జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం నిర్ణయించింది. దీనికి అనుగుణంగా ప్రధానమంత్రి అధ్యక్షతన భారతదేశం 2023 జనవరి నెలలో వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సదస్సు నిర్వహించింది. దీనిలో 125 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. 18 దేశాలకు చెందిన అధిపతులు/ మంత్రులు సమావేశానికి హాజరయ్యారు. ఆఫ్రికా దేశాలకు జీ-20 లో భారతదేశం అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తోంది.దక్షిణాఫ్రికా(జీ-20 సభ్య దేశం) మారిషస్, ఈజిప్ట్, నైజీరియా, ఏయూ చైర్- కొమరోస్, ఏయూడిఏ-ఎన్ఈపిఏడి ఆఫ్రికా దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.

భారతదేశం ఆతిథ్యం ఇస్తున్న సమావేశాలకు హాజరవుతున్న విదేశీ ప్రతినిధులు భారతదేశ వైవిధ్యం, సమ్మిళిత సంప్రదాయాలు,సాంస్కృతిక గొప్పతనాన్ని తెలుసుకోవడానికి వీలుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చిరు ధాన్యాలతో చేసిన వంటకాలను ప్రతినిధులు రుచి చూస్తున్నారు. అనేక రకాల సాంస్కృతిక ప్రదర్శనలు, విహారయాత్రలు ప్రతినిధులను అలరిస్తున్నాయి. సమావేశాల్లో భాగంగా ఏర్పాటు చేసిన 150కి పైగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న 7,000 మందికి పైగా కళాకారులు స్థానిక, జాతీయ కళారూపాలను ప్రదర్శించారు. ప్రజల భాగస్వామ్యంతో అనేక ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. సంపూర్ణ ప్రభుత్వం, సమాజ సహకారం స్ఫూర్తితో సమావేశాలు నిర్వహిస్తున్న భారతదేశం జీ-20 ని ప్రజల జీ-20 గా మార్చేందుకు కృషి చేస్తోంది. జీ-20 సమావేశాల సందర్భంగా పాఠశాలలు/కళాశాలలు/ విశ్వవిద్యాలయాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాయి. స్థానికంగా జరుగుతున్న అన్ని కార్యక్రమాల్లో జీ-20 ప్రచార కార్యక్రమాలు నిర్వహించిన ప్రభుత్వం క్విజ్ పోటీలు, సెల్ఫీ పోటీలు, చ జీ-20 ఇండియా కథల పోటీలు, జీ-20 ఇతివృత్తంతో అనేక కార్యక్రమాలు నిర్వహించింది.

సంపూర్ణ సమగ్ర అభివృద్ధి, సుస్థిర అభివృద్ధి, హరిత అభివృద్ధి, పర్యావరణహిత జీవన శైలి, సాంకేతిక మార్పు, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, మహిళా సాధికారత, ప్రపంచ శాంతి అంశాలపై దృష్టి సారించి పనిచేయాలని భారతదేశం నిర్ణయించింది.

భారతదేశం ప్రతిపాదించిన సంపూర్ణ సమగ్ర అభివృద్ధి, కార్యాచరణ ప్రణాళిక కు జీ-20 సభ్య దేశాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయి. జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం అనుసరిస్తున్న విధానాలు, సభ్య దేశాల నుంచి అందుతున్న సహకారంతో ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారంలో జీ-20 కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

వినియోగదారుల సంఘాలతో తొలిసారిగా సమావేశం నిర్వహించనున్న కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి గతంలో చేసిన ప్రయత్నాలు విజయవంతం కావడంతో రియల్ ఎస్టేట్ రంగం ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు ప్రారంభించాలని కేంద్రం నిర్ణయించింది. దీనిలో భాగంగా 2023 ఏప్రిల్ 18న ముంబై లో ' రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు' అనే అంశంపై కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ నిర్ణయించింది. మహారాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది.

వినియోగదారుల సంఘాలకు అందుతున్న మొత్తం ఫిర్యాదుల్లో 10% వరకు రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన ఫిర్యాదులు ఉంటున్నాయి. వివిధ వినియోగదారుల సంఘాలలో ఇంతవరకు 2,30,517 ఫిర్యాదులు నమోదయ్యాయి. వీటిలో 1,76,895 ఫిర్యాదులు పరిష్కారం అయ్యాయి. వివిధ సంఘాల వద్ద 523,622 కేసులు పెండింగ్ లో ఉన్నాయి. గృహ నిర్మాణ రంగానికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారానికి రేరా, ఎన్ సి ఎల్ టీ లాంటి ట్రిబునళ్లు పనిచేస్తున్నప్పటికీ వినియోగదారుల కమిషన్ల వద్ద కేసులు పెండింగ్ లో ఉన్నాయి.

రియల్ ఎస్టేట్ రంగంలో ఫిర్యాదుల పరిష్కారానికి తొలిసారిగా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

గృహ నిర్మాణ రంగంలో వివాదాల సంఖ్య తగ్గించడానికి సహకరించే విధాన నిర్ణయం రూపకల్పనపై సమావేశం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. దీనికోసం వినియోగదారుల సంఘాలకు అందిన ఫిర్యాదులను సమగ్రంగా విశ్లేషిస్తారు. ఫిర్యాదుల దాఖలకు దారితీస్తున్న ప్రధాన కారణాలను గుర్తించడం జరుగుతుంది.

గృహ నిర్మాణ రంగానికి సంబంధించిన కేసుల పరిష్కారానికి రేరా లాంటి సంస్థలు అందుబాటులో ఉన్నప్పటికీ వినియోగదారుల సంఘాలను వినియోగదారులు ఎందుకు ఆశ్రయిస్తున్నారు అన్న అంశాన్ని కూడా పరిశీలిస్తారు. దీనితో పాటు గృహ నిర్మాణ రంగానికి సంబంధించిన ఫిర్యాదులను వేగంగా సమర్థంగా పరిష్కరించడానికి అమలు చేయాల్సిన చర్యలపై కూడా రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చిస్తారు.

జాతీయ లోక్ అదాలత్ 12.11.2022 న రాష్ట్ర/జిల్లా వినియోదారుల సంఘాల సహకారంతో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న అనేక కేసులు పరిష్కారం అయ్యాయి. గతంలో వినియోగదారుల సంఘాల ఎదుట పెండింగ్ లో ఉన్న బీమా, వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది.

ముంబై రౌండ్ టేబుల్ సమావేశం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి అధ్యక్షతన జరుగుతుంది. సమావేశంలో జాతీయ సంఘం సభ్యులు, మహారాష్ట్ర, చండీగఢ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, గుజరాత్ రాష్ట్రాల వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, రేరా అప్పిలేట్ ట్రిబ్యునల్ మహారాష్ట్ర అధ్యక్షుడు, ఢిల్లీ, మహారాష్ట్ర రేరా చైర్మన్లు, ఢిల్లీ, బెంగళూరు, థానే, పూణే, రాయగఢ్, చండీగఢ్ జిల్లా వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, కేంద్ర గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రేరా, ఐబిబిఐ, మహారాష్ట్ర ప్రభుత్వం,ఏఎస్సీఐ, బిల్డర్ల సంఘం ప్రతినిధులు పాల్గొంటారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారుల వ్యవహారాల శాఖ కృషి చేస్తూ వినియోగదారుల హక్కుల చట్టం 2019 నిబంధనల అమలు కోసం కృషి చేస్తోంది.

వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం, పెండింగ్ కేసుల పరిష్కారం కోసం గతంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ అనేక కార్యక్రమాలు నిర్వహించింది.

ఇంద్రకరణ్ రెడ్డితో బాల్క సుమన్ భేటీ

కరీంనగర్, ఏప్రిల్ 17:చెన్నూరు నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణం కోసం అటవీశాఖ అనుమతులు ఇప్పించాలని ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కోరారు. సోమవారం హైదరాబాదులో చెన్నూరు నియోజకవర్గంలోని రోడ్లు, పలు అభివృద్ధి పనులకు సంబంధి ంచిన అటవీశాఖ అనుమతుల కోసమై మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో సమావేశ మయ్యారు. అటవీ శాఖ అనుమతులు రాకపోవడం వల్ల రోడ్ల నిర్మాణంలో జాప్యం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఎమ్మెల్సీ దండే విఠల్, డోబ్రియల్ పాల్గొన్నారు.

చెరువులో ఈతకి వెళ్లి బాలుడు మృతి..

అమరావతి, ఏప్రిల్ 17: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువులో ఈతకు వెళ్లిన ఓ బాలుడు దుర్మరణం చెందారు. చరణ్ (14) అనే బాలుడు తన స్నేహితులతో కలిసి పెద్ద చెరువులోకి ఈతకు వెళ్లగా మునిగిపోవడం జరిగింది. నిన్న రాత్రి వరకు తమ కుమారుడు ఇంటికి రాకపోవడంతో బాలుడి స్నేహితులను ప్రశ్నించినప్పటికీ ఫలితం లేకపోగా స్థానిక పోలీస్ స్టేషన్ లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. దీంతో స్థానిక ఎస్సై శివ కృష్ణారెడ్డి విచారించగా చెరువు వద్దకు వెళ్లి గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహం నీళ్లపై తేలాడుతూ కనిపించింది. కుటుంబ సభ్యుల సమక్షంలో బాలుడి మృత దేహాన్ని బయటకు తీశారు. చనిపోయిన బాలుడు స్థానిక ఇందిరమ్మ కాలనీకి చెందినవాడని పోలీసులు గుర్తించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కాకుమాను జ్యోతికి బంగారు నంది అవార్డు

హైదరాబాద్ ఏప్రిల్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హేల్ టాటా మణి చారిటబుల్ ట్రస్టు ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ వ్యవస్థాపక చైర్మన్ కాకుమాను జ్యోతికి బంగారు నంది అవార్డు వరించింది.రంగా రెడ్డి జిల్లా ఉప్పరపల్లి కేంద్రంగా మానవ సేవే మాదవ సేవ అని ,సేవా దృక్పథంతో పేద ప్రజల కోసం అనీక సంక్ష

ఘనంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 17: (నేటినిజం ప్రతినిధి):, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా జన్మదిన వేడుకలు వేములవాడ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకొని, ఎమ్మెల్యే గోత్రనామాదులపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా, వారి కుటుంబసభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని, వారికి మంత్రి పదవి రావాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరంఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా పుట్టినరోజు సందర్భంగా దేవాలయం ముందు పేదలూజ్ యాచకులు 150 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమా లలోశ్రీ రాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, వేములవాడ దేవస్థానం మాజీ ధర్మకర్త తాటికొండ వాణీ పవన్ కుమార్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి గుండా అశోక్,సహాయ కార్యదర్శి బొమ్మ శ్రీధర్,ఉప్పుగడ్డ హనుమాన్ వాడకట్టు సంఘం అధ్య క్షులు దైత కుమార్, వేములవాడ పట్టణ శివ సాయి ఆర్యవైశ్య అభ్యుదయ సం ఘం అధ్యక్షులు ఎర్రవెల్లి రాజశేఖ ర్, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కటకం జనార్ధన్, వేములవాడ ఆవోపా శాఖ అధ్యక్షులు మంగళ మహేష్, కోశాధికారి ఆమెటి శ్రీనివాస్,వైశ్య సంఘం నాయకులుకోటగిరి రాజేం దర్, వంగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ భాస్కర్ రెడ్డిపై 120 బి సెక్షన్ కింద సీబీఐ కేసు..

-మాజీ జేడీ లక్ష్మీ నారాయణ మాటల్లో..

అమరావతి ఏప్రిల్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వైఎస్ వివేకా హత్య కేసులో సీబీఐ అధికారులు ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డిని అరెస్టు చేయడంపై సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ స్పందించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడుతూ.. ఈ కేసు సుప్రీం కోర్టు వరకు వెళ్లడం.. డీఐజీ స్థాయి అధికారిని నియమించడం.. ఈ నెలాఖరులోగా కేసును పూర్తి చేయాలని సీబీఐని ఆదేశించిందన్నారు. దీంతో సీబీఐ విచారణ వేగవంతం చేసిందన్నారు. ఉదయ్ కుమార్ రెడ్డిని అరెస్టు చేయడం.. విచారణలో ఆయన ఇచ్చిన సమాచారంతో ఇవాళ వైఎస్ భాస్కర్ రెడ్డిని అరెస్టు చేయడం జరిగిందన్నారు.కాన్స్పిరసీ థీరీస్ (కుట్ర జరిగిందనే వాదన) ఎలా ఉంటుందంటే.. ఉదాహరణకు హైదరాబాద్ నుంచి విశాఖ వరకు రైల్లో ప్రయాణం చేస్తున్నప్పుడు కొందరు విజయవాడ వరకు వస్తారని, కొంతమంది రాజమండ్రిలో దిగుతారని, మరికొందరు చివరి విశాఖ వరకు వస్తారన్నారు. వారంతా కాన్స్పిరసీలో భాగస్వాములేనన్నారు. 120 బి చాలా పెద్ద సెక్షన్ అని, ఇది అందరినీ అందులో భాగస్వామ్యం చేస్తుందన్నారు. హైదరాబాద్ నుంచి విశాఖ వరకు ఎవరు ప్రయాణం చేస్తారో వారికి అంతా తెలుస్తుందని.. మధ్య మధ్యలో ఉన్నవారికి కొంత విషయం మాత్రమే తెలుస్తుందన్నారు.ఉదయ్ కుమార్ రెడ్డిని అరెస్టు చేసిన తర్వాత వెల్లడైన విషయాల ఆధారంగా ఈ రోజు వైఎస్ భాస్కర్ రెడ్డిని అరెస్టు చేశారని లక్ష్మీనారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇంకా ఎంతమంది ఉన్నది..? ఎవరి ప్రొత్సాహంవల్ల జరిగింది.? అనే విషయాలు విచారణలో తేలుతాయని ఆయన అన్నారు. ఒక ఎంపీ స్థాయి వ్యక్తి హత్య ఇన్ని సంవత్సరాలు పట్టడం సరికాదన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేంకు ఏప్రిల్ 30వ తేదీ నాటికి విచారణ పూర్తి చేసి సీబీఐ నివేదికను సుప్రీం కోర్టుకు అందుజేస్తుం దని తాను భావిస్తున్నట్లు మాజీ జేడీ లక్ష్మీనారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు.

మత్స్యకార పర్యావరణ వ్యవస్థను సమీక్షించి మరియు బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర మంత్రి శ్రీ పర్షోత్తమ్ రూపాలా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:కేంద్ర మత్స్య , పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ కేబినెట్ మంత్రి శ్రీ పర్షోత్తమ్ రూపాలా, ఇతర పనులతో సహా మత్స్య రంగం అభివృద్ధిని సమీక్షించి మరియు బలోపేతం చేయాలనే లక్ష్యంతో అస్సాంలోని గౌహతిలో పర్యటించారు. గౌహతిలో ఆయనకు శ్రీ భువనేశ్వర్ కలితా ఎంపీ (రాజ్యసభ) ఘన స్వాగతం పలికారు.

ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన (ఖఓఓజ) పథకం మరియు నీలి విప్లవం యొక్క ఇతర బహుమితీయ కార్యకలాపాల గురించి శ్రీ పర్షోత్తం రూపాలాప్రసంగించారు, మత్స్య ఉత్పత్తి మరియు ఉత్పాదకత (లోతట్టు, హిమాలయన్ మరియు చల్లని నీరు) అభివృద్ధి, మార్కెటింగ్, ఎగుమతులు మరియు సంస్థాగత ఏర్పాట్లు మౌలిక సదుపాయాలతో సహా దాని అనుబంధ కార్యకలాపాలను పెంచడంపై ప్రధాన దృష్టి పెట్టారు. శ్రీ పర్షోత్తమ్ రూపాలా పీ ఎం ఎం ఎస్ వై మరియు కె సి సి ప్రముఖులు/ అధికారులు, లబ్ధిదారులతో సంభాషించారు. ఇంకా, అస్సాంతో సహా అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో పీ ఎం ఎం ఎస్ వై పథకం అమలు గురించి ఆయన హైలైట్ చేశారు. లబ్ధిదారులు, మత్స్య రైతులు, మత్స్యకారుల కోసం పీ ఎం ఎం ఎస్ వై మరియు కె సి సి వంటి పథకాల అమలు ద్వారా మత్స్య సంపద యొక్క విలువ గొలుసులోని క్లిష్టమైన అంతరాలను తొలగించడం గురించి వివరంగా మాట్లాడారు.

శ్రీ పర్షోత్తం రూపాలా మత్స్య శాఖ సాధించిన విజయాలను ఎత్తిచూపారు: -

తి) గోల్పరా జిల్లాలోని చునారి గ్రామంలో మోడరన్ ఇంటిగ్రేటెడ్ ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌ను రూ.19.91 కోట్ల పెట్టుబడితో మరియు రూ.17.92 కోట్ల కేంద్ర వాటాతో ఏర్పాటు చేయడం. తితి) ప్రభుత్వ పొలాలలో 1 బ్రూడ్ బ్యాంక్ ఏర్పాటు. తితితి) 76 కొత్త మంచినీటి ఫిన్‌ఫిష్ హేచరీల నిర్మాణం. తిల) 1140-హెక్టార్ల విస్తీర్ణంలో చెరువుల నిర్మాణం ద్వారా ఆక్వాకల్చర్ కింద విస్తీర్ణం విస్తరణ. ల) చిత్తడి నేలల క్రింద 2410-హెక్టార్ల విస్తీర్ణంలో వేలు పిల్లల నిల్వ. లతి) 625-హెక్టార్ల ప్రాంతంలో సమీకృత చేపల పెంపకానికి మద్దతు అందించబడింది. లతితి) అలంకారమైన చేపల పెంపకం మరియు పెంపకం యూనిట్ల 187 యూనిట్ల ఏర్పాటు. లతితితి) రీ-సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్ (ఖీయా) యొక్క 52 యూనిట్లు మరియు బయోఫ్లోక్ కల్చర్ సిస్టమ్ యొక్క 183 యూనిట్లు ఆవోదించబడ్డాయి. తిలీ) రిజర్వాయర్లలో 150 యూనిట్ల కేజ్‌ల ఏర్పాటు. లీ) ఓపెన్ వాటర్ బాడీలలో పెన్ కల్చర్ కింద 210-హెక్టార్ల విస్తీర్ణం విస్తరణ. లీతి) సాంప్రదాయ మత్స్యకారుల కోసం 111 యూనిట్ల ప్రత్యామ్నాయ పడవలు మరియు వలలు. లీతితి) 9 కోల్డ్ స్టోరేజీలు మరియు 92 ఫీడ్ మిల్లుల ఏర్పాటు. లీతితితి) 1381 పోస్ట్-హార్వెస్ట్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ (రిఫ్రిజిరేటెడ్ ఇన్సులేటెడ్ ట్రక్కులు, త్రీ వీలర్స్ మరియు టూ వీలర్స్). లీతిల) 64 ఫిష్ కియోస్క్‌ల ఏర్పాటు. లీల) 1 వ్యాధి నిర్ధారణ మరియు నాణ్యత పరీక్ష ల్యాబ్ అభివృద్ధి. లీలతి) 21000 మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి మరియు పౌష్టికాహార నిషేధ కాలం మద్దతు అందించబడింది. లీలతితి) అంతేకాకుండా , "ప్రాజెక్ట్ సంపూర్ణ: బొంగైగావ్ జిల్లా పిల్లలలో పోషకాహార లోపాన్ని తగ్గించడానికి ఒక వినూత్న ప్రాజెక్ట్", "జిల్లా మేజిస్ట్రేట్ల కార్యాలయాలలో అక్వేరియంల నిర్మాణం" మరియు "డిజిటైజేషన్"పై అస్సాం ప్రభుత్వం నుండి 3 కేంద్ర రంగ ప్రాజెక్టులను మత్స్య శాఖ ఆవోదించింది. అస్సాం ఫిషరీ రిసోర్సెస్-అస్సాం ఫిషరీస్ రిసోర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ యొక్క మ్యాపింగ్ ఐడెంటిఫికేషన్ మరియు డెవలప్‌మెంట్ కోసం జియోస్పేషియల్ టెక్నాలజీ అప్లికేషన్" మొత్తం ఖర్చు రూ. 238.70 లక్షలు.

పిఎంఎంఎస్‌వై మరియు కెసిసి వంటి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, మత్స్యకారులు, మత్స్యకారులు మరియు స్థానికులు కేంద్ర మంత్రి శ్రీ పర్షోతమ్ రూపాలాతో సంభాషించారు. అస్సాం ఇప్పటికే విప్లవాత్మక మార్పులను తీసుకురావడం ద్వారా చేపల ఉత్పత్తిలో ప్రగతిశీల రాష్ట్రంగా ఉంది మరియు చేపల ఉత్పత్తి మరియు వినియోగం మరియు చేపల పెంపకం యొక్క ఇతర కార్యకలాపాల విషయాలలో స్వయం సమృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. ఈ ఇంటరాక్టివ్ సెషన్ చేపల పెంపకందారులు, మత్స్యకారులు మరియు ఇతర వాటాదారులకు వారి సమస్యలను పరిష్కరించడానికి, విస్తృతమైన మద్దతును అందించడానికి మరియు వారి మత్స్య కార్యకలాపాల అభివృద్ధికి కృషి చేయడానికి చాలా వరకు సహాయపడుతుంది. ఇంకా, కేంద్ర మంత్రి శ్రీ పర్షోత్తమ్ రూపాలా గ్రౌండ్ ప్రోగ్రెస్ రిపోర్ట్‌పై మంచి అవగాహన పొందడానికి శ్రీ బిజోయ్ క్సెస్ యొక్క పిగ్గరీ ఫారమ్‌ను సందర్శించారు. ఈ పరస్పర ప్రజా కలయిక చర్య ల ద్వారా చేపల పెంపకందారులకు, మత్స్యకారులకు మరియు ఇతర వాటాదారులకు వారి మొత్తం సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో సహాయం చేయడంలో చాలా దోహదపడుతుంది.

పదవ తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించాలి

మెదక్, ఏప్రిల్ 17: (నేటినిజం ప్రతినిధి):తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఈ నెల 25 నుండి మే 4 వరకు నిర్వహించే పదవ తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం తన ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షిస్తూ ఇటీవల నిర్వహించిన పదవ తరగతి పరీక్షల మాదిరే అందరు అధికారులు పకడ్బందీగా సమన్వయంతో పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం 9.00 గంటల నుండి 12 .30 గంటల వరకు, మధ్యాన్నం 2 .30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్ లలో పరీక్షలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో పదవ తరగతికి సబంధించి 466 మంది విద్యార్థులు , ఇంటర్మీడియట్ కు సంబంధించి 969 మంది విద్యార్థులు ఓపెన్ పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి (3) పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో మెదక్ లోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నర్సాపూర్ , తూప్రాన్ లోని బాలుర జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలని అన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్షలకు (5) పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో మెదక్ లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, నరసాపూర్ లోని జిల్లా పరిషద్ బాలిక ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, తూప్రాన్ లోని జిల్లా పరిషద్ బాలుర ఉన్నత పాఠాశాలలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం సి.సి.కెమెరా నిఘాలో పనిచేయాలని, బందోబస్తుకు ఒక మహిళా, ఒక పురుష కానిస్టేబుల్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా, మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. పోలీస్ బందోబస్తు తో ప్రశ్నాపత్రాలను పరీక్షా కేంద్రాలకు పంపిణీ చేయాలనీ, కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలనీ, జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని అన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్.టి.సి. అధికారులు షెడ్యూల్ ప్రకారం బస్సులు నడపాలని, పరీక్ష నిర్వహణ అనంతరం సమాధానపత్రాలను సీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందిగా చెపట్టాలని ఆదేశించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, సిట్టింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ లను [illegible] వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలని, మొబైల్స్, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతి లేదని, పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవాలని, ఏవైనా సందేహాలుంటే జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబరు 08542-295622 కు ఫోన్ ద్వారా సంప్రదించాలని సూచించారు. ఇంటర్మీడియట్ సైన్స్ కు సంబంధించి ప్రాక్టికల్స్ మే 12 నుండి 19 వరకు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్, ప్రభుత్వ పరీక్షల సహాయ

సీఎం జగన్‌కు సుప్రీంకోర్టులో షాక్

న్యూ ఢిల్లీ ఏప్రిల్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్): : సీఎం జగన్ కు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. గ్రామ వలంటీర్ల చేత సాక్షి దినపత్రిక కొనుగోలు చేయడంపై దాఖలైన పిటిషన్ విచారణను ఢిల్లీ హైకోర్టుకు సీజేఐ చంద్రచూడ్ ధర్మాసనం బదిలీ చేసింది. వలంటీర్లకు నెల నెలా రూ.200 మంజూరు చేసి.. సాక్షి దినపత్రిక కొనుగోలు చేయించడాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టు లో ఉషోదయా సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సీజేఐ పలు కీలక వ్యాఖ్యలు వ్యాఖ్యలు చేశారు. న్యాయ, పరిపాలన ప్రయోజనాల దృష్ట్యా విచారణను ఏపీ హైకోర్టు నుంచి ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేస్తున్నామని చంద్రచూడ్ తెలిపారు. ఢిల్లీ హైకోర్టు కు విచారణను బదిలీ చేయడం వల్ల ఏపీ హైకోర్టుపై నమ్మకం పోతుందని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు.అలాంటి అభిప్రాయానికి తావు ఇవ్వకుండా ఉత్తర్వులు ఇస్తామమని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఇది 2 పేపర్ల మధ్య వ్యవహారంగా కనిపించడం లేదని, రెండు పార్టీల మధ్య వ్యవహారంగా కనిపిస్తోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రజాధనం వలంటీర్లకు బదిలీ చేసి సాక్షి పత్రికను కొనుగోలు చేయించడాన్ని గతంలో ఉషోదయా సంస్థ హైకోర్టులో సవాల్ చేసింది. ఇదే అంశంపై గతంలో దాఖలైన పిల్?కు ట్యాగ్ చేయాలని, ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్?ను ఏపీ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ నేపథ్యంలోనే ఏపీ ప్రభుత్వం పిటిషన్?పై ఉషోదయా సంస్థ సుప్రీంకోర్టు మెట్లెక్కింది. ఈ పిటిషన్?పై సుదీర్ఘ విచారణ జరిపిన సుప్రీంకోర్టు సీజేఐ ధర్మాసనం.. చివరికి విచారణను ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేసింది.సాక్షి దినపత్రిక సర్క్యులేషన్ పెంచుకునేందుకు వైసీపీ సర్కారు మరో ఎత్తుగడ వేసింది. విస్తృత సర్క్యులేషన్ ఉండి, ప్రభుత్వ పథకాల సమాచారం ఇచ్చే సాక్షి న్యూస్ పేపర్ కొనాలని వలంటీర్లకు పరోక్షంగా జీవో జారీ చేశారు. రాష్ట్రంలో రెండు లక్షల 60 వేల మంది వలంటీర్లు ఉన్నారు. పేపర్ కొనేందుకు ఒక్కో వలంటీరుకు రూ. 200 మంజూరు చేశారు. అడిషనల్ ఫైనాన్షియల్ సపోర్ట్ పేరుతో వలంటీర్ల పేస్లిప్‌లో రూ. 5 వేలకు అదనంగా ఈ రూ.200 అలాట్ చేశారు. ఏజెంట్ ఇచ్చిన పేపరు బిల్లును యాప్‌లో అప్లోడ్ చేయాలని వలంటీర్లకు ఆదేశాలు జారీ చేశారు.

పర్యావరణ వ్యవస్థలను రక్షించడం మరియు పునరుద్ధరించడం వంటి చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:పర్యావరణ వ్యవస్థలను రక్షించడం మరియు పునరుద్ధరించడం వంటి చర్యలు వాతావరణ మార్పుల పరిధిని తగ్గించడంతో పాటు దాని ప్రభావాలను ఎదుర్కోవడంలో సహాయపడగలదని కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మరియు కార్మిక, ఉపాధి మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ అన్నారు. జపాన్‌లోని నపోరోలో జరిగిన వాతావరణం, ఇంధనం మరియు పర్యావరణంపై జీ7 మంత్రుల సమావేశ ప్లీనరీ సెషన్‌లో ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ చర్యతో పాటు సమగ్రంగా వాతావరణ మార్పులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం చాలా ముఖ్యమని అన్నారు. జీ7 దేశాల వాతావరణ, ఇంధనం మరియు పర్యావరణ మంత్రుల సమావేశ చర్చలలో ఇది ప్రధానాంశంగా ఉంటుందని ఆశిస్తున్నామని అన్నారాయన.

వాతావరణ మార్పు, ఎడారీకరణ మరియు జీవవైవిధ్య నష్టం ఒకదాని కొకటి లోతుగా ముడిపడి ఉన్నాయని మరియు మానవాళికి అస్తిత్వ సవాళ్లను కలిగి ఉన్నాయని శ్రీ యాదవ్ అన్నారు. ఈ సవాళ్లకు ప్రతిస్పందనగా, సూత్రాల ఆధారంగా ఏకాభిప్రాయంతో నడిచే విధానం ద్వారా రియో సమావేశాలు విశేషమైన పురోగతిని సాధించాయని ఆయన అన్నారు.

ఇటీవల మాంట్రియల్‌లో జరిగిన సిబిడి కాన్ఫరెన్స్‌లో గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేమ్‌వర్క్‌ను స్వీకరించామని అలాగే షర్మ్ ఎల్ షేక్‌లోని కాప్27 వద్ద నష్ట నిధి వంటి సమస్యలపై మైలురాయి నిర్ణయాలు తీసుకున్నామని శ్రీ యాదవ్ చెప్పారు. అయితే ఆ దిశగా ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని చెప్పారు.

ఉదాహరణకు భారతదేశం తన జీ-20 అధ్యక్షతన ఈ విధానాన్ని అవలంబించిందని మరియు భూక్షీణతను అరికట్టడం, పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణను వేగవంతం చేయడం మరియు జీవవైవిధ్యాన్ని సంరక్షించడం వంటి ప్రాధాన్యతా రంగాలలో ఉపశమనాన్ని మరియు అనుసరణను పొందుపరిచిందని కేంద్ర మంత్రి చెప్పారు. ఈ విధానం స్థిరమైన మరియు వాతావరణాన్ని తట్టుకునే నీలి ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు. అలాగే వనరుల సామర్థ్యం మరియు వృత్తాకార ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం; లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ (లైఫ్)తో క్రాస్ కటింగ్ థీమ్‌గా వాతావరణ మార్పులను ప్రధాన స్రవంతిలోకి తీసుకువస్తుందని తెలిపారు.అలాగే ప్రతిష్టాత్మకమైన, నిర్ణయాత్మకమైన మరియు చర్య-ఆధారిత పద్ధతిలో ప్రభావాలను పరిష్కరించగలమని చెప్పారు.

భారతదేశం పరిష్కారాలను అందించడంలో భాగమైందని అయితే చారిత్రాత్మకంగా ఏ సమస్యలోనూ భాగం కాలేదని శ్రీ యాదవ్ అన్నారు. భారతదేశం బలమైన దేశీయ చర్యలను చేపట్టిందని, తనకు నచలుగా ఉండే ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించిందని మరియు వివిధ కార్యక్రమాల ద్వారా అంతర్జాతీయ చర్యలను కూడా నడిపిస్తోందని ఆయన అన్నారు.

వాతావరణ మార్పు, జీవవైవిధ్య నష్టం మరియు కాలుష్యానికి సంబంధించిన సమస్యల కలయికపై భారతదేశ విధానం దృష్టి సారించిందని శ్రీ యాదవ్ అన్నారు. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ (ఐఎస్ఏ), కోయలిషన్ ఫర్ డిజాస్టర్ రెసిలెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (సిడిఆర్ఐ), లీడ్ ఐటీ ద్వారా నిర్దిష్ట జోక్యాల ఆధారంగా కార్యక్రమాలను చేపట్టడంలో ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు.

మిషన్ లైఫ్ ద్వారా వ్యక్తిగత మరియు కమ్యూనిటీ చర్యలతో సహా అందరి చర్యలపై కూడా భారతదేశం దృష్టి సారించిందని కేంద్ర మంత్రి చెప్పారు. వ్యక్తిగత మరియు సమాజ ప్రవర్తనను మార్చడం మాత్రమే పర్యావరణ మరియు వాతావరణ సంక్షోభాలలో గణనీయమైన మార్పును కలిగిస్తుందన్నారు.

ప్రాజెక్ట్ టైగర్‌కు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇటీవల ప్రారంభించిన ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ కూటమి, పులులు మరియు వాటి ఆవాసాలను పరిరక్షించడం ద్వారా భూమిపై సహజ వాతావరణ మార్పుల అనుసరణకు దారితీసే కొన్ని ముఖ్యమైన సహజ పర్యావరణ వ్యవస్థలను సురక్షితంగా ఉంచవచ్చని శ్రీ యాదవ్ చెప్పారు. మిలియన్ల మంది ప్రజలకు నీరు మరియు ఆహార భద్రత, మరియు అటవీ వర్గాలకు జీవనోపాధి మరియు జీవనోపాధిని అందిస్తాయి.

ఈక్విటీ సూత్రాలు మరియు సిబిడిఆర్-ఆర్సి నిర్ణయాత్మక చర్యను చేపట్టడానికి దేశం ఆధారిత విధానాన్ని నిర్ధారించడం చాలా ముఖ్యం అని శ్రీ యాదవ్ అన్నారు. అదే సమయంలో జీ7 యొక్క నిజమైన ప్రపంచ నాయకత్వానికి మరియు జీ7 కార్యక్రమాల అమలుకు విలువైన ఇన్‌పుట్‌లను స్వీకరించడానికి గ్లోబల్ సౌత్ వాయిస్ గుర్తించబడాలని ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకునేటప్పుడు, మనం ఎవరినీ వదిలిపెట్టకుండా ఈ విధానం నిర్ధారిస్తుంది అని ఆయన అన్నారు.

వాతావరణ మార్పు, జీవవైవిధ్య నష్టం మరియు కాలుష్యం అనే మూడు సవాళ్లపై సమర్థవంతంగా పోరాడేందుకు జీ7 దేశాల నాయకత్వం కోసం మేము ఎదురుచూస్తున్నామని శ్రీ యాదవ్ అన్నారు. మనకు ఉన్నది ఒకే భూమి..మనం అంతా ఒకే కుటుంబం మరియు ఒక భవిష్యత్తు. జులైలో చెన్నైలో జరిగే జీ20 పర్యావరణ మరియు వాతావరణ సుస్థిరత మంత్రుల సమావేశంలో అందరినీ స్వాగతించడానికి తాను ఎదురుచూస్తున్నానని కేంద్ర మంత్రి తెలిపారు.

వీరభద్రంని పరామర్శించిన పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం, ఏప్రిల్ 17: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం అనంతారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న చేతుల వీరభద్రంని పరామర్శించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గనేత పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ మనోధైర్యాన్ని నింపి అండగా వుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మరికంటి ఎల్లయ్య,దొడ్డ బాబు,జెట్టి కృష్ణ,యూత్ అధ్యక్షుడు ఉటుకూరి రంజిత్,సిద్దు తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే పల్లెల సమగ్రాభివృద్ధి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 17: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ పల్లెలు సమగ్రాభివృద్ధి సాధించాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఇటీవల కేంద్రం పంచాయతీలకు జాతీయ అవార్డులు ప్రకటించిన విషయం తెలిసిందే. కేంద్రం ప్రకటించిన 46 అవార్డుల్లో రాష్ట్రానికి చెందిన పలు పల్లెలు 13 అవార్డులను గెలుచుకున్నారు. ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమం ఢిల్లీలో జరగ్గా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు.

ఎనిమిది దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు, ఐదు నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలను రాష్ట్రపతి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీపీలు, జడ్పీ చైర్‌పర్సన్లతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పంచాయతీరాజ్‌శాఖ అధికారులు అందజేశారు. తొమ్మిది కేటగిరిల్లో అవార్డులు ప్రకటించగా.. ఇందులో తెలంగాణకు ఎనిమిది కేటగిరిల్లో అవార్డులు దక్కించుకోవడంపై రాష్ట్రపతి అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలంగాణలో జరుగుతున్న పల్లె ప్రగతి, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ఫలితాలపై వివరించారు. దేశంలో తెలంగాణ మాత్రమే కేంద్ర ఆర్థిక సంఘం నిధులకు సమానంగా నిధులు ఇస్తున్నదని చెప్పారు. పల్లెల్లో వినూత్న ప్రగతిని సాధించామన్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకోవడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. అవార్డులు అందుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అలాగే అవార్డులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వంతో పాటు అవార్డులు వచ్చేందుకు కారణమైన సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆలోచనా పథంలో పని చేస్తూ.. దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలపాలని, అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉన్న తెలంగాణను మరింత సమున్నతంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు.

అరెస్ట్ దెబ్బతో..తాడేపల్లి ప్యాలెస్‌లో సీఎం వైఎస్ జగన్ మూడాఫ్..!

అమరావతి ఏప్రిల్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రధాన సూత్రదారిగా కడప ఎంపీ వైఎస్ అవినా

తెలుగు కూటమి ప్రతినిధి బృందం సమావేశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 17:తెలుగు కూటమి ప్రతినిధి బృందం శనివారం తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు గారితో, సాహిత్య అకాడమీ అధ్యక్షులు జూలూరి గౌరీశంకర్ గారితో వేర్వేరుగా సమావేశమైంది. తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు గారికి వినతిపత్రాన్ని సమర్పించింది. వినతిపత్రంలోని వివిధ అంశాలపట్ల ఆయన సానుకూలంగా స్పందించారు. విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు గారి శతజయంతి ఉత్సవాల్లో తొలిరోజైన 26వ తేదీన భాష ప్రధానాంశంగా కార్యక్రమాలు జరుగుతాయని ఆయన వెల్లడించారు. ఆరోజు కూటమి బాధ్యులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు. ఆరోజు కార్యక్రమాలకు ఆచార్య రెడ్డి శ్యామల గారు బాధ్యులుగా ఉంటారని, ఆమెను తర్వాత సంప్రదించాలని ఆయన సూచించారు.

అనంతరం కూటమి ప్రతినిధి బృందం సాహిత్య అకాడమీ అధ్యక్షులు జూలూరి గౌరీశంకర్ గారితో సమావేశమైంది. తెలుగు భాషాసంస్కృతుల పరిరక్షణకు ప్రభుత్వపరంగా అవసరమయ్యే చర్యలను కూటమి అధ్యక్షులు పారువల్లి కోదండ రామయ్య గారు వివరించారు. ఆయా అంశాలపై తనతోపాటు అధికార భాషాసంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి గారితోనూ గ్రంథాలయ సంస్థ ప్అధ్యక్షులు అయాచితం శ్రీధర్ గారితోనూ ఉమ్మడిగా సమావేశం నిర్వహించాలని గౌరీశంకర్ గారు సూచించారు. ఆ సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి, సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. పారువల్లి కోదండ రామయ్య గారు భాష విషయంలో చేస్తున్న కృషిని గౌరీశంకర్ గారు ప్రశంసించడంతో పాటు కోదండ రామయ్య గారిని సన్మానించారు. ఈ సమావేశాల్లో తెలుగు విశ్వవిద్యాలయ శాఖాధిపతి ఆచార్య రెడ్డి శ్యామల గారు, సాహిత్య అకాడమీ కార్యదర్శి ఎన్.బాలాచారి గారు పాల్గొన్నారు. కూటమి బృందానికి పారువల్లి కోదండ రామయ్య గారు, చంద్రప్రకాశ్ రెడ్డి గారు నేతృత్వం వహించారు. బృందంలో డా.రాయారావు సూర్యప్రకాశ్ రావు గారు, గంటా మనోహర్ రెడ్డి గారు, మేక రవీంద్ర గారు, దైవాధీనం గారు, కోదాటి అరుణ గారు, కూచిభొట్ల శ్రీలక్ష్మి గారు, బడేసాబ్ గారు తదితరులు ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి: జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ఖిమ్యా నాయక్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 17: (నేటినిజం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు, ఫిర్యాదులకు సంబంధిత అధికారులు స్పందించి, సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ఖిమ్యా నాయక్ ఆదేశించారు.సోమవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి అర్జీలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదా రులకు తగిన సమాచారం అందించా ల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించి, అట్టి దరఖాస్తులకు సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 53 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం.. డబుల్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి

వరంగల్, ఏప్రిల్ 17: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గత కొద్ది సంవత్సరాలుగా నిరీక్షిస్తున్న డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల కల ఎట్టకేలకు సాకారం అయింది. జయశంకర్ జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఎంపిక కాబడిన 544 లబ్ధిదారుల సమక్షంలో సోమవారం స్థానిక ఇల్లందు క్లబ్ హౌస్ లో డ్రా, లాటరీ ప్రక్రియ ద్వారా బ్లాక్, ఫ్లోర్ లను స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కేటాయించారు. మిగతా 416 ఇండ్ల నిర్మాణం తుది దశకు చేరుకుందని త్వరలోనే వాటిని కూడా పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి అవకతకాలు జరగకుండా పారదర్శకంగానే ఇండ్ల కేటాయింపు పూర్తి చేయడం జరిగిందని, లబ్ధిదారుల సమక్షంలోనే డ్రా తీస్తున్నామని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర, మున్సిపల్ చైర్పర్సన్ వెంకట రాణి సిద్దు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్లు, లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు.

2023 ఏప్రిల్ 17-19 మధ్య హైదరాబాద్‌లో జి-20 డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వర్కింగ్ గ్రూప్ రెండో సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:జి 20 డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వర్కింగ్ గ్రూప్ (డిఇడబ్ల్యుజి) లో మరింత పురోగతి సాధిస్తూ, ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ఈ వర్కింగ్ గ్రూప్ రెండో సమావేశాన్ని 2023 ఏప్రిల్ 17-19 మధ్య హైదరాబాద్ లో నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమ ఏర్పాట్లను వివరించే క్రమంలో ఈరోజు జరిగిన ఉమ్మడి పత్రికాసమావేశంలో మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ అల్కేశ్ కుమార్ శర్మ, టెలికాం కార్యదర్శి శ్రీ రాజారామన్ మాట్లాడారు.

రెండవ సమావేశాల మొదటి రోజు కార్యక్రమాల్లో భాగంగా ఏప్రిల్ 17 న అనుబంధ కార్యక్రమాలతో వర్కింగ్ గ్రూప్ సమావేశాలు మొదలవుతాయి. కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి శ్రీ దేవు సిన్హ్ చౌహాన్, కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి శ్రీ ఏ. నారాయణ స్వామి ప్రారంభోపన్యాసం చేస్తారు..

అనుబంధ కార్యక్రమాలు ప్రధానంగా డిజిటల్ అనుసంధానత మీద దృష్టి సారిస్తాయి. అందులో భాగంగా "హైస్పీడ్ మొబైల్ బ్రాడ్ బాండ్ ? ప్రజలు, సమాజం, పరిశ్రమ మీద దాని ప్రభావం"; "డిజిటల్ సమ్మిళితి: అనుసంధానం కానివారిని అనుసంధానం చేయటం"; " సుస్థిర, హరిత డిజిటల్ మౌలిక వసతులు ? సవాళ్ళు, అవకాశాలు" అనే మూడు అంశాలమీద మూడు బృందాలు చర్చిస్తాయి. కొత్తగా వస్తున్న డిజిటల్, టెలికాం సాంకేతిక పరిజ్ఞానాల మీద, సాంకేతిక పరిజ్ఞాన సారథ్యంలో సమ్మిళిత అభివృద్ధి మీద అంతర్జాతీయ నిపుణులు తమ అనుభవాలు పంచుకుంటారు.

సమావేశాల రెండవ, మూడవ రోజుల్లో జి 20 సభ్యులు, ఆహూతులైన దేశాల ప్రతినిధులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కార్యాచరణ సాధ్యమైన, ఫలితాలు రాబట్టగల 'డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్', 'సైబర్ సెక్యూరిటీ', డిజిటల్ నైపుణ్యాలు' అనే ప్రాధాన్య అంశాలమీద విస్తృతంగా చర్చిస్తారు.

ఈ ప్రతినిధులు హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ని సందర్శిస్తారు. కొత్తగా వస్తున్న 5 జి, 6 జి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి టెక్నాలజీలలో భారత నైపుణ్యం గురించి అక్కడ నేరుగా తెలుసుకుంటారు. పౌరుల సంక్షేమానికి అవి ఉపయోగపడుతున్న తీరు కూడా పరిశీలిస్తారు. అదే విధంగా 18 న "డిజిటల్ నైపుణ్యాల పరస్పర గుర్తింపు కోసం బహుళ భాగస్వాముల సంప్రదింపులు" పేరుతో ఒక వర్క్ షాప్ జరుగుతుంది.

అధ్యక్ష హోదాలో భారత్ ప్రారంభించిన ప్రచారోద్యమం 'ఆన్ లైన్ లో సురక్షితంగా ఉండండి', జి-20 డిజిటల్ ఇన్నోవేషన్ అలయెన్స్ సామాన్య ప్రజలకు, ముఖ్యంగా జి-20 సభ్య దేశాలలోని యువతకు, వ్యాపారాభిలాషులకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇప్పటిదాకా, 'ఆన్ లైన్ లో సురక్షితంగా ఉండండి' అనే ప్రచారోద్యమం కింద జరిగిన జాతీయ స్థాయి సైబర్ క్విజ్ పోటీలలో 1,58,000 మందికి పైగా పాల్గొన్నారు. డిజిటల్ ఇన్నోవేషన్ అలయెన్స్ కింద 1600 కు పైగా అంకుర సంస్థలు పోటీకి దరఖాస్తు చేసుకున్నాయి.

వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డి పాత్ర కీలకం..: సీబీఐ

కడప ఏప్రిల్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: వైఎస్ వివేకా హత్య కేసు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తోంది. తాజాగా ఈ కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డిని ఆదివారం తెల్లవారుజామున విచారించిన అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి వాహనంలో హైదరాబాద్‌కు తీసుకువస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం సీబీఐ మేజిస్ట్రేట్ ఇంటి వద్ద హాజరు పరచనున్నారు. భాస్కర్?రెడ్డి అరెస్ట్ మెమోను ఆయన భార్య లక్ష్మీకి అందజేశారు. అలాగే వైఎస్ వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు సీబీఐ అధికారులు కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా సీబీఐ అధికారులు మీడియాతో మాట్లాడుతూ వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. మధ్యాహ్నం సీబీఐ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామన్నారు. భాస్కర్ రెడ్డిపై సెక్షన్ 120బి, రెడ్ విత్ 201, 302 ఐపీసీ కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డి పాత్ర కీలకంగా ఉందని పేర్కొన్నారు. వివేకా హత్యకు ముందు.. తరువాత నిందితులను భాస్కర్ రెడ్డి ఇంటికి పిలిచి మాట్లాడారని తెలిపారు.

ప్రశ్నించే గొంతుకలకు జర్నలిస్టులు అండగా నిలబడాలి

-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్
-కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులకు సన్మానం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 17: (నేటినిజం ప్రతినిధి): ప్రశ్నించే గొంతుకలకు జర్నలిస్టులు అండగా నిలబడాలనిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికయిన ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మన్, ఉపాధ్యక్షుడు తాల్లపల్లి ప్రశాంత్, జనరల్ సెక్రెటరీ నూగురి మహేష్, జాయింట్ సెక్రెటరీ దులం సంపత్, క్యాషియర్ మద్దిరాల నరేష్, కార్యవర్గ సభ్యులు మ్యాన శ్రీనివాస్, పాష బాయ్, ఉల్లెందుల మల్లేశం, రెగుల సాయి బాబా, గుడిసె కిషన్, తాటి కొండ పవన్, నామాల శ్రీనివాస్ లను కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సోమవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా నిలుస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే ప్రెస్ కి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అన్నారు. వారి వెంట వేముల వాడ నియోజక వర్గ ఎలక్ట్రానిక్ అధ్యక్షుడు యన్. టి బాబు యాదవ్, తో పాటు కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకట స్వామి, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చిలుక రమేష్, తోట లహరి, సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హెచ్ పి సి ఎల్ ఇ డి -రిటైల్, తెలంగాణ రాష్ట్రంలో -పెట్రోల్ పవర్ 95 ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 17:హెచ్ పి సి ఎల్ యొక్క ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, రిటైల్, ఎన్ హెచ్ . సందీప్ మహేశ్వరి, హైదరాబాద్ లోని కర్మన్‌ఘాట్‌లోని కవాడిగూడ మరియు ఆర్‌కె అనురాగ్ ఫ్యూయల్ మార్ట్‌లోని రిటైల్ అవుట్‌లెట్ తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్‌లో కొత్త ప్రీమియం బ్రాండెడ్ పెట్రోల్‌ను పవర్ 95 ను ప్రారంభించారు. సిజిఎం హెచ్ పి సి ఎల్ -ఎస్ సి జెడ్ ఎస్ హెచ్ ఎస్ . హరి ప్రసాద్, సిజిఎం రిటైల్ ఎస్ హెచ్ వివి మురళి కృష్ణ, డిజిఎంఎస్ ఆర్ ఓ ఎస్ ఈ కార్యక్రమంలో వైపీ సింగ్ కూడా పాల్గొన్నారు. పేరు తగిన విధంగా పవర్ 95 ఆక్టేన్ రేటింగ్‌ను కలిగి ఉందని సాధారణ పెట్రోల్ ధర 91 ఆక్టేన్. అధిక ఆక్టేన్ ఇంధనం యొక్క నాకింగ్ ధోరణిని తగ్గిస్తుందని ఎస్ హెచ్ ఎస్ . హరి ప్రసాద్ అన్నారు , ఇది ఉష్ణ సామర్థ్యాన్ని పెంచుతుంది మరియు ఇంధనం యొక్క ఉన్నతమైన మరియు శుభ్రమైన దహనాన్ని అందిస్తుంది. పవర్ 95 అనేది కార్లు మరియు బైక్‌ల కోసం ప్రీమియం, అధిక-ఆక్టేన్ ఇంధనం, ఇది బెంగళూరులోని హెచ్ పి సి ఎల్ యొక్క అత్యాధునిక ఆర్ అండ్ డి సెంటర్ ద్వారా అభివృద్ధి చేయబడింది. ఈ గ్రాండ్ లాంచ్ సందర్భంగా, హెచ్ పి సి ఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, రిటైల్, ఎస్ హెచ్ . పర్యావరణ అనుకూలమైన మరియు ఇంజిన్‌కు అనుకూలమైన ఇంధనానికి పవర్ 95 సరైన ఉదాహరణ అని మహేశ్వరి అన్నారు. రోల్ అవుట్ ప్లాన్‌పై వ్యాఖ్యానిస్తూ, మెట్రోలతో ప్రారంభించి దేశవ్యాప్తంగా పవర్ 95 విక్రయాలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ సందర్భంగా హెచ్‌పీసీఎల్‌కు చెందిన కస్టమర్లు, రిటైల్ డీలర్లు ఏ కార్యక్రమంలో పాల్గొన్నారు . హెచ్ పి సి ఎల్ యొక్క నూతన విధానాన్ని వినియోగదారులు ఆనందం వ్యక్తం చేశారు .

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUBAL-CUM-XXVII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT: AT SECUNDERABAD O.P. NO.99 OF 2022

Between:
Smt. Battula Laxmi .....Petitioner
And
Mr. Osman Hussain @ Syed Usman Hussaini and Others ..Respondents

To
Mr. Osman Hussain @ Syed Usman Hussaini, S/o. Yousuf Hussain, Aged: 40 Years, Occ:Driver of Crime Vehicle, R/o. H.No.5/4/ 245,Fathe Bhuraj, Nanded, Maharashtra- 431 604. ..Respondent No.1

Please take Notice that the above Petitioner has filed above case for compensation of Rs.3,00,000/- (Rupees Three Lakhs Only) against the Respondents. The Hon'ble Court has ordered a Publication against you for service of summons by way of Paper Publication. Therefore, you are hereby directed to appear before the said court on **03-05-2023 at 10.30 A.M.** personally or through an Advocate, failing which the matter will be heard in your absence,

(BY ORDER OF THE COURT)
G. UDAY KUMAR Advocate
Sree Latha Chatla # 10-1-703, Plot No.514, 1st Floor, Road No.10, Lane No.9, Kasturba Gandhi College Road, West Marredpally, Secunderabad- 500 026.

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUBAL-CUM-XXVII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT: AT SECUNDERABAD O.P. NO.98 OF 2022

Between:
Smt.Veeravalli Bharathi .....Petitioner
And
Mr. Osman Hussain @ Syed Usman Hussaini and Others ..Respondents

To
Mr. Osman Hussain @ Syed Usman Hussaini, S/o. Yousuf Hussain, Aged: 40 Years, Occ:Driver of Crime Vehicle, R/o. H.No.5/4 245, Fathe Bhuraj, Nanded, Maharashtra- 431 604. ..Respondent No.1

Please take Notice that the above Petitioner has filed above case for compensation of Rs.5,00,000/- (Rupees Five Lakhs Only) against the Respondents. The Hon'ble Court has ordered a Publication agai nst you for service of summons by way of Paper Publication. Therefore, you are hereby directed to appear before the said court on **03-05-2023 at 10.30 A.M.** personally or through an Advocate, failing which the matter will be heard in your absence,

(BY ORDER OF THE COURT)
G. UDAY KUMAR Advocate
Sree Latha Chatla # 10-1-703, Plot No.514, 1st Floor, Road No.10, Lane No.9, Kasturba Gandhi College Road, West Marredpally, Secunderabad- 500 026.

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUBAL-CUM-XXVII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT: AT SECUNDERABAD O.P. NO.96 OF 2022

Between:
Smt.Dasetti Nagamani and another .....Petitioners
And
Mr. Osman Hussain @ Syed Usman Hussaini and Others ..Respondents

To
Mr. Osman Hussain @ Syed Usman Hussaini, S/o. Yousuf Hussain, Aged: 40 Years, Occ:Driver of Crime Vehicle, R/o.H.No.5/4/ 245, Fathe Bhuraj, Nanded, Maharashtra- 431 604. ..Respondent No.1

Please take Notice that the above Petitioner has filed above case for compensation of Rs.8,00,000/- (Rupees Eight Lakhs Only) against the Respondents. The Hon'ble Court has ordered a Publication agai nst you for service of summons by way of Paper Publication. Therefore, you are hereby directed to appear before the said court on **03-05-2023 at 10.30 A.M.** personally or through an Advocate, failing which the matter will be heard in your absence,

(BY ORDER OF THE COURT)
G. UDAY KUMAR Advocate
Sree Latha Chatla # 10-1-703, Plot No.514, 1st Floor, Road No.10, Lane No.9, Kasturba Gandhi College Road, West Marredpally, Secunderabad- 500 026.

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUBAL-CUM-XXVII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT: AT SECUNDERABAD O.P. NO.95 OF 2022

Between:
Smt.Challuboiena Padma @ Ch. Padma and Others .....Petitioners
And
Mr. Osman Hussain @ Syed Usman Hussaini and Others ..Respondents

To
Mr. Osman Hussain @ Syed Usman Hussaini, S/o. Yousuf Hussain, Aged: 40 Years, Occ:Driver of Crime Vehicle, R/o.H.No.5/4/ 245, Fathe Bhuraj, Nanded, Maharashtra- 431 604. ..Respondent No.1

Please take Notice that the above Petitioner has filed above case for compensation of Rs.6,00,000/- (Rupees Six Lakhs Only) against the Respondents. The Hon'ble Court has ordered a Publication agai nst you for service of summons by way of Paper Publication. Therefore, you are hereby directed to appear before the said court on **03-05-2023 at 10.30 A.M.** personally or through an Advocate, failing which the matter will be heard in your absence,

(BY ORDER OF THE COURT)
G. UDAY KUMAR Advocate
Sree Latha Chatla # 10-1-703, Plot No.514, 1st Floor, Road No.10, Lane No.9, Kasturba Gandhi College Road, West Marredpally, Secunderabad- 500 026.

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUBAL-CUM-XXVII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT: AT SECUNDERABAD O.P. NO.94 OF 2022

Between:
Smt.Manthoori Santhosha and Others .....Petitioners
And
Mr. Osman Hussain @ Syed Usman Hussaini and Others ..Respondents

To
Mr. Osman Hussain @ Syed Usman Hussaini, S/o. Yousuf Hussain, Aged: 40 Years, Occ:Driver of Crime Vehicle, R/o.H.No.5/4/ 245, Fathe Bhuraj, Nanded, Maharashtra- 431 604. ..Respondent No.1

Please take Notice that the above Petitioner has filed above case for com pensation of Rs16,00,000/- (Rupees Sixteen Lakhs Only) against the Respondents. The Hon'ble Court has ordered a Publication agai nst you for service of summons by way of Paper Publication. Therefore, you are hereby directed to appear before the said court on **03-05-2023 at 10.30 A.M.** personally or through an Advocate, failing which the matter will be heard in your absence,

(BY ORDER OF THE COURT)
G. UDAY KUMAR Advocate
Sree Latha Chatla # 10-1-703, Plot No.514, 1st Floor, Road No.10, Lane No.9, Kasturba Gandhi College Road, West Marredpally, Secunderabad- 500 026.

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUBAL-CUM-XII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT: AT SECUNDERABAD O.P. NO.902 OF 2022

Between:
Smt.Koosetty Sukanya and Others .....Petitioners
And
Mr. Umar Mohammad and Others ..Respondents

To
M/s. Century Cargo Carrier Pvt, Limited, rep. by Mr. Amith Gupta, Office at No.02, Plot No.06/07, Gandi Maisamma Road, Behind Goal Pump, Near Medchal Check Post, Medchal District- 502 401. ..Respondent No.2

Please take Notice that the above Petitioners have filed above case for com pensation of Rs1,36,00,000/- (Rupees One Crore Thirty Six Lakhs Only) against the Respondents. The Hon'ble Court has ordered a Publication agai nst you for service of summons by way of Paper Publication. Therefore, you are hereby directed to appear before the said court on **25-04-2023 at 10.30 A.M.** personally or through an Advocate, failing which the matter will be heard in your absence,

(BY ORDER OF THE COURT)
G. UDAY KUMAR Advocate
Sree Latha Chatla # 10-1-703, Plot No.514, 1st Floor, Road No.10, Lane No.9, Kasturba Gandhi College Road, West Marredpally, Secunderabad- 500 026.

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUBAL-CUM-XXVII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT: AT SECUNDERABAD O.P. NO.100 OF 2022

Between:
Smt.Bokka Anitha .....Petitioner
And
Mr. Osman Hussain @ Syed Usman Hussaini and Others ..Respondents

To
Mr. Osman Hussain @ Syed Usman Hussaini, S/o. Yousuf Hussain, Aged: 40 Years, Occ:Driver of Crime Vehicle, R/o.H.No.5/4/ 245, Fathe Bhuraj, Nanded, Maharashtra- 431 604. ..Respondent No.1

Please take Notice that the above Petitioners have filed above case for com pe nsation of Rs 8,00,000/- (Rupees Eight Lakhs Only) against the Respondents. The Hon'ble Court has ordered a Publication agai nst you for service of summons by way of Paper Publication. Therefore, you are hereby directed to appear before the said court on **03-05-2023 at 10.30 A.M.** personally or through an Advocate, failing which the matter will be heard in your absence,

(BY ORDER OF THE COURT)
G. UDAY KUMAR Advocate
Sree Latha Chatla # 10-1-703, Plot No.514, 1st Floor, Road No.10, Lane No.9, Kasturba Gandhi College Road, West Marredpally, Secunderabad- 500 026.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.